



జూన్ 4 తరువాత
మోడీ ప్రధానిగా ఉండరు


# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd


కేజ్రీకి బెయిల్ సుప్రీం మామూలు తీర్పు కాదు


Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 138 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- గురువారం 16 మే 2024







# ఎన్నికల పిదప చిన్న ప్రతిపక్షాలు కాంగ్రెస్‌లో విలీనం



- ఆ పార్టీ వైపు వెళితే ప్రమాదం
- వోటర్లకు ప్రధాని మోడీ హెచ్చరిక
- ఉద్ధవ్ వర్గాన్ని ఉదాహరణగా పేర్కొన్న మోడీ

**న్యూఢిల్లీ,మే 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కాంగ్రెస్ వైపు వెళితే ముప్పు తప్పదని వోటర్లను ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం హెచ్చరించారు. మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాక్రే నాయకత్వంలోని శివసేన వర్గాన్ని మోడీ ఇందుకు ఉదాహరణగా పేర్కొన్నారు. వేడి వాతావరణంలో ముంబయిలో ఎన్నికల సభలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, మహారాష్ట్ర పార్టీ కాంగ్రెస్ బాట పట్టిన రోజు శివసేనకు ముగింపే అవుతుందని శివసేన వ్యవస్థాపకుడు బాలాసాహెబ్ థాక్రే భావించారని చెప్పారు. 'డూప్లికేట్ శివసేనను

వివరాలు 2లో

# రుణమాఫీపై కీలక చర్చ?

- లోక్‌సభ పోలింగ్ ముగియడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనపై ఫోకస్



**హైదరాబాద్,మే 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** లోక్‌సభ పోలింగ్ ముగియడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనపై ఫోకస్ పెట్టారు. ధాన్యం కొనుగోలు, వ్యవసాయం, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై బుధవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. కాగా ఆగస్టు 15 లోపు రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో ఈ అంశంలో ఎలా ముందుకు వెళ్దామనే అంశంపై అధికారులతో చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే వానాకాలంలో పంటల సాగు అంశంతో పాటు సాగునీటి రంగంలో ఇటీవల చోటు చేసుకున్న తాజా పరిణామాలపై అధికారులతో ముఖ్యమంత్రి చర్చిస్తున్నట్లు తెలుస్తోంది.

# ఒడిశా ఎన్నికల ప్రచారంలో ఉప ముఖ్యమంత్రి భట్టి...



**హైదరాబాద్,మే 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో కలిసి ఒరిస్సా రాష్ట్రంలోని బోలంగిర్ లోక్ సభ పరిధిలో నేడు ప్రచారం నిర్వహించనున్నారు. , ఢిల్లీ నుంచి రాహుల్ గాంధీతో కలిసి ప్రత్యేక విమానంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బొలంగిర్ లోక్ సభ స్థానానికి చేరుకోనున్నారు.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇప్పటికే ఒరిస్సా రాష్ట్రంలో మూడు దఫాలుగా ప్రచారం నిర్వహించారు. కటక్ లో ఒకరోజు, భువనేశ్వర్ లో రెండు రోజులపాటు, రాయగడ పార్లమెంటు పరిధిలో రెండు రోజులపాటు ప్రచారం నిర్వహించారు. తాజాగా నాలుగోసారి ఒరిస్సా రాష్ట్రంలోని బోలంగిర్ పార్లమెంటు పరిధిలో ప్రచారం నిర్వహించనున్నారు.

# కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు షాకే....

- జూన్ నాలుగున దిమ్మతిరుగుడు ఖాయం...



**కరీంనగర్,మే 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ముస్లింలంతా ఏకమై బండి సంజయ్ ని ఓడించాలని కేసీఆర్ పిలుపునిస్తే హిందువులంతా ఏకమై బండి సంజయ్ ని గెలిపించబోతున్నారని అన్నారు బిజెపి అభ్యర్థి బండి. హిందువులు ఏకమైతే ఎలాంటి ఫలితాలు వస్తాయో జూన్ 4వ తేదీన కరీంనగర్ పార్లమెట్ నియోజకవర్గం పరిధిలో చూపించబోతున్నారన్నారు. ఈ మేరకు ఆయన ట్విట్ చేశారు.జూన్ 4న రాబోయే ఫలితాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ కు చెంపపెట్టు తప్పదని అన్నారు. కేసీఆర్ లాంటి వ్యక్తుల కుటిల పన్నాగాలకు హిందువులంతా ఐక్యత చూపించారన్నారన్నారు. ఆ షాక్ ను చూసి కేసీఆర్ తట్టుకునేందుకు

వివరాలు 2లో

# వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి కాంగ్రెస్ సర్కారు మోసం...

- రాష్ట్రవ్యాప్త నిరసనకు పిలుపునిచ్చిన కేసీఆర్



**హైదరాబాద్,మే 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :**కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక చర్యలకు నిరసనగా గురువారం రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన తెల్లారే వరి ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ చెల్లిస్తానని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం.. సీఎం ప్రస్తుతం సన్నవడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామనడం రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి వంచించడం, మోసం చేయడమేనని.. దగా చేయడమేనని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను గులాబీ బాస్ ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "'రాష్ట్రంలో 90శాతం రైతులు దొడ్డు వడ్లనే పండిస్తారు. ఈ విషయం తెలిసి రాష్ట్ర ప్రభుత్వం ఇట్లా ఎట్లా ప్రకటిస్తది?' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామనడం ద్వారా తెలంగాణ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి వచించింది. ఓట్లు డబ్బాలో పడంగనే కాంగ్రెస్ వాళ్లకు రైతుల అవసరం తీరింది. అందుకే నాలిక మల్లేసి ఎప్పటి మాదిరిగానే నయవంచనకు పూనుకున్నారు. ఇదే సన్న వడ్లకు మాత్రమే అనే మాట ఎన్నికలకు ముందు గనుక చెప్పింటే కాంగ్రెస్ పార్టీని రైతులు తుక్కుతుక్కు చేసేవాళ్లు. ఇప్పటికీ ప్రజలు ఆగ్రహంతోనే ఉన్నారు. రైతుబంధు ఇయ్యక, రైతు భరోసా ఇయ్యకుండా రైతాంగాన్ని అన్నిరకాలుగా కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నది. అందు కారణంగానే రైతాంగ హక్కులను హామీలను సాధించేందుకే బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్తంగా నిరసన చేపట్టింది' కేసీఆర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలు రైతులపక్షాన నిలబడి కొట్లాడాలని పిలుపునిచ్చారు. ఇప్పటికీ కొనుగోలు కేంద్రాల్లో వడ్లను కొనడానికి నిర్లక్ష్యం వహిస్తూ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఏడిపిస్తూ గోస

వివరాలు 2లో

# తడిచిన ధాన్యం కొనుగోలు చేయాలి: కెటిఆర్

**హైదరాబాద్,మే 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రాష్ట్రంలో ధాన్య కొనుగోళ్లను వెంటనే ప్రారంభించాలని మాజీ మంత్రి కెటిఆర్ డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు ధర్నా చేస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో రైతులు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నారని చెప్పారు. తరుగు పేరుతో రైతులకు అన్యాయం చేస్తున్నారని కెటిఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ వచ్చాక ధాన్యం కొనడం లేదని ఆరోపించారు. అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని.. తడిచిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. క్వింటాకు రూ.500 బోనస్ ఇచ్చేవరకు ఈ ప్రభుత్వాన్ని వదిలిపెట్టబోమని కెటిఆర్ హెచ్చరించారు.



# అభివృద్ధి అంశాలపైనే మాట్లాడండి

- ఇతర విషయాల ప్రస్తావన వద్దు
- ప్రధాని మోడీకి ఖర్గే సూచన
- 4 దశల తరువాత పటిష్ఠ స్థితిలో ప్రతిపక్ష కూటమి
- మోడీకి వీడ్కోలుకు జనం సిద్ధంగా ఉన్నారు



## ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసిన జఫర్గఢ్ మండల నాయకులు..



**హనుమకొండ ప్రతినిధి, మే 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** హన్మకొండ కనకదుర్గ కాలనీలోని ఎమ్మెల్యే నివాసంలో జఫర్గఢ్ మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జఫర్గఢ్ మండల సమస్యల పై మండల నాయకులు ఎమ్మెల్యే తో చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. లోక్ సభ ఎన్నికలలో పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పార్టీ కోసం కష్ట పడేవారికి తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల పిదప చిన్న ప్రతిపక్షాలు కాంగ్రెస్‌లో విలీనం

(మొదటి పేజీ తరువాయి)

శిక్షించాలని మహారాష్ట్ర కృతనిశ్చయానికి వచ్చింది.ఆ శివసేన కాంగ్రెస్ ముందు మోకరిల్లింది' అని మోడీ అన్నారు. శివసేన నేత, ప్రస్తుత ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే కాంగ్రెస్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి)తో కూడిన కూటమి ప్రభుత్వంపై తిరుగుబాటు చేసిన తరువాత శివసేన రెండు వర్గాలుగా చీలిపోయింది. ఉద్ధవ్ థాక్రే తండ్రి ప్రారంభించిన పార్టీ పేరును షిండే అట్టిపెట్టుకోగలిగారు. ఆయన బిజెపి భాగస్వామ్యంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. 'ఎన్నికల అనంతరం చిన్న పార్టీలు కాంగ్రెస్‌లో విలీనం అవుతాయి' అని ప్రధాని మోడీ సూచించారు. 'మోడీ అణగారిన ప్రజల హక్కుల చౌకీదార్. ఆయన వాటిని లాక్కోనివ్వరు. మతం ఆధారంగా బడ్జెట్‌ను విభజించడం ప్రమాదకరం. కాని కాంగ్రెస్‌కు మైనారిటీ అంటే దాని ప్రియమైన వోటు బ్యాంకు' అని ప్రధాని అన్నారు.

## వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి కాంగ్రెస్ సర్కారు మోసం..

(మొదటి పేజీ తరువాయి)

పుచ్చుకుంటున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర రైతాంగానికి భరోసా కల్పించే దిశగా నిరసన కార్యక్రమాలతో పాటు ప్రతిరోజూ వడ్ల కల్లాలకాడికి బీఆర్ఎస్ శ్రేణులు వెళ్లాలని.. రైతులకు అండగా నిలవాలని బీఆర్ఎస్ అధినేత పిలుపునిచ్చారు. రైతుల హక్కులను కాపాడేందుకు వారికి అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని అధినేత కేసీఆర్ పునరుద్ఘటించారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు షాకే....

(మొదటి పేజీ తరువాయి)

పక్కన సిద్ధంగా డాక్టర్లను పెట్టుకోవాలన్నారు. కేసీఆర్ వందేళ్లు బతకాలని కోరుకునే వ్యక్తులం తామని.. ఇకనైనా ఓ వర్గానికి కొమ్ము కాస్తూ హిందువులను రాచిరంపాన పెట్టవద్దన్నారు. తన గెలుపు కోసం అన్ని వర్గాల ప్రజలు పని చేశారని వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మరోసారి కేంద్రంలో మోడీ సర్కార్ ఏర్పడాలనే సంకల్పంతో అలుపెరుగని కృషి చేసిన బీజేపీ కార్యకర్తలు, స్థానిక నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## హైదరాబాద్ ఎంపి స్థానానికి మాధవీలత రీ పోలింగ్‌కి డిమాండ్



**హైదరాబాద్,మే 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :**హైదరాబాద్ పార్లమెంటు నియోజకవర్గానికి రీ పోలింగ్ నిర్వహించాలని బిజెపి ఎంపి అభ్యర్థి మాధవీలత ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు. ఈ స్థానంలో చివరి గంట వ్యవధిలో 12 శాతం పోలింగ్ నమోదై 48 శాతం పోలింగ్‌కి చేరుకోవడం అనేక అనుమానాలకు తావిస్తోందని ఆమె పేర్కొన్నారు. చివరి గంట సమయంలో అనూహ్యంగా పోలింగ్ పెరగడానికి కారణం మొత్తం నియోజకవర్గం పరిధిలో ఎంఐఎం భారీగా రిగ్గింగ్ చేసిందని బుధవారం ఆరోపించారు. స్థానిక నేతలతో ఎంఐఎం నాయకులు ఇష్టానుసారంగా రిగ్గింగ్ చేయించారని అన్నారు. హైదరాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో జరిగిన పోలింగ్‌ను రద్దు చేసి రీ పోలింగ్ చేయాలని ఆమె ఎన్నికల సంఘాన్ని కోరారు. రీ పోలింగ్ కోసం తాము ఎంతవరకైనా పోరాడుతామని తెలిపారు. ఇప్పుడు రీ పోలింగ్ డిమాండ్ అంశం చర్చనీయాంశంగా మారింది.

# అభివృద్ధి అంశాలపైనే మాట్లాడండి

**- ఇతర విషయాల ప్రస్తావన వద్దు**

**- ప్రధాని మోడీకి ఖర్గే సూచన**

**- 4 దశల తరువాత పటిష్ఠ స్థితిలో ప్రతిపక్ష కూటమి**

**- మోడీకి వీడ్కోలుకు జనం సిద్ధంగా ఉన్నారు**

**లక్నో,మే 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రధాని నరేంద్ర మోడీ తన ప్రచార సభల్లో ఇతర అంశాల గురించి కన్నా అభివృద్ధి వ్యవహారాల గురించి మాట్లాడాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే బుధవారం సూచించారు. 'మటన్ చికెన్, హిందు ముస్లిం ' ఆయన పదాలని, తమవి కాదని ఖర్గే అన్నారు. హిందు ముస్లిం అంశాల ప్రస్తావనను తాను ప్రారంభిస్తే ప్రజా జీవితానికి తాను అర్హుడను కానని ప్రధాని మోడీ 'న్యూస్ 18' ఇంటర్వ్యూలో చెప్పిన తరువాత ఖర్గే ఆ వ్యాఖ్యలు చేశారు. సమాజ్‌వాది పార్టీ (ఎస్‌పి) చీఫ్ అఖిలేశ్ యాదవ్‌తో కలసి విలేకరుల గోష్ఠిలో ఖర్గే మాట్లాడుతూ, 'గడచిన పది సంవత్సరాలోల తాను చేసిన కృషిపై ప్రదాని ఎందుకు వోట్లు అడగడం లేదు' అని ప్రశ్నించారు.హిందు, ముస్లిం మధ్య తాను ఎన్నడూ వివక్ష ప్రదర్శించలేదన్న ప్రధాన మోడీ ప్రకటనకు ఖర్గే స్పందిస్తూ, 'ప్రధాని మటన్, బీఫ్, చికెన్, చేపలు, మంగళసూత్రం గురించి మాట్లాడలేదా? ఆ పదాలు నావి



కావు ఆయనవి (ప్రధానివి)' అని అన్నారు. 'ఆ విషయాలు వదలివేసి, మీరు చేసిన కృషి గురించి ప్రజలకు చెప్పి, దానిపై వోట్లు అడగండి. మేము కాకుండా వారు మటన్ చికెన్ గురించి మాట్లాడుతుంటారు' అని ఖర్గే పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల నాలుగు దశల అనంతరం ప్రతిపక్ష ఇండియా కూటమి పటిష్ఠ స్థితిలో ఉందని, మోడీకి వీడ్కోలు పలికేందుకు దేశ ప్రజలు సిద్ధం గా ఉన్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు ఉద్ఘాటించారు. 'దేశంలో నాలు గు విడతల పోలింగ్ ముగిసింది.ఇండియా కూటమి అత్యంత పటిష్ఠ స్థితిలో ఉంది. మోడీకి వీడ్కోలు పలికేందుకు దేశ ప్రజలు సిద్ధంగా ఉన్నారని పూర్తి నమ్మకంతో చెప్పగలను. ఇండి యా కూటమి జూన్ 4న కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నది' అని ఖర్గే స్పష్టం చేశారు. తమ కూటమి ఉత్తర ప్రదేశ్‌లోని 80 సీట్లలో 79 గెలుచుకుంటుందని ఎస్‌పి చీఫ్ ధీమా వ్యక్తం చేశారు. 'ఇండియా కూటమి ఉత్తర ప్రదేశ్‌లో 79 సీట్లు గెలచుకుంటుంది. అది కేవలం ఒక సీటు 'క్యోటో'పై పోటీలో ఉంది' అని అఖిలేశ్ యాదవ్ చెప్పారు. ప్రధాని పార్లమెంటరీ నియోజకవర్గం వారణా సిని ఉద్దేశించి అఖిలేశ్ అలా అన్నారు. వారణాసిని జపాన్‌లోని రమణీయమైన క్యోటో వలె అభివృద్ధి చేస్తామని ప్రధాని, బిజెపి నుంచి ప్రకటనలు వచ్చాయి. బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే అది రాజ్యాంగాన్ని మారుస్తుందని కూడా ఖర్గే ఆరోపించారు.

# జూన్ 4 తరువాత మోడీ ప్రధానిగా ఉండరు

**- రాహుల్ గాంధీ ఉద్ఘాటన - 'ఫేక్'వీడియో పంచుకున్న నేత**

**న్యూఢిల్లీ,మే 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** భారతీయ జనతా పార్టీ (బిజెపి) తన 'అబద్ధాల' ద్వారా తనను తాను ఎంతగా సంతృప్తిపరచుకున్నా అది ఏమాత్రం తేడా చూపించబోదని, నరేంద్ర మోడీ జూన్ 4 తరువాత ప్రధానిగా ఉండబోరని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ బుధవారం ప్రకటించారు. సోషల్ మీడియాలో కాంగ్రెస్ పొందుపరచిన ఒక వీడియోను రాహుల్ పంచుకునానరు. ఉత్తర ప్రదేశ్‌లో ఒక ఎన్నికల ర్యాలీలో తాను చేసిన వ్యాఖ్యలను ఏవిధంగా 'వక్రీకరించారో', నిజం, అబద్ధాల మధ్య తేడా చూపించారో ఆ వీడియో స్పష్టం చేసింది.'బిజెపి 'అబద్ధాల ఫ్యాక్టరీ' ద్వారా తనను తాను ఎంతగా సంతృప్తి పరచుకున్నా అది ఏమాత్రం తేడా తీసుకురాదు. జూన్ 4 తరువాత నరేంద్ర మోడీ ఇక ఎంత మాత్రం ప్రధానిగా ఉండరని నేను మళ్లీ చెబుతున్నాను' అని రాహుల్ 'ఎక్స్'లో హిందీ పోస్ట్‌లో తెలిపారు. 'దేశంలో ప్రతి మూల ఇండియాకు



అనుకూలంగా పెనుగాలి వీస్తోంది' అని రాహుల్ ప్రతిపక్ష కూటమిని దృష్టిలో పెట్టుకుని అన్నారు. ఇండియా కూటమి తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని, లోక్‌సభ ఎన్నికలలో బిజెపికి అధికార చ్యుతి కలుగుతుందని కాంగ్రెస్‌తో పాటు రాహుల్ జోస్యం చెబుతున్నారు.

# వాళ్లపై అభాండాలు మోపడం కాదు... పాలనపై రేవంత్ దృష్టి పెట్టాలి: హరీష్ రావు

**హైదరాబాద్,మే 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కరెంట్ కోతల విషయంలో సిఎం రేవంత్ రెడ్డి తన ప్రభుత్వ వైఫల్యాలను అంగీకరించకుండా ప్రతి పక్షాలు, విద్యుత్ ఉద్యోగుల మీద అభాండాలు మోపడాన్ని బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. విద్యుత్ రంగ వైఫల్యాలకు తానే బాధ్యుడిని అన్నట్టుగా మాట్లాడటం విడ్డూరంగా ఉందని, ఆయన వైఖరి ఆడ రాక పాత గజ్జెలు అనే సామెతను గుర్తుకు వస్తుందన్నారు. బుధవారం హరీష్ రావు సోషల్ మీడియాలో స్పందించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్ ఉద్యోగుల సహకారంతో 24 గంటల పాటు నిరంతరంగా విద్యుత్ సరఫరా చేసేందుకు పటిష్ఠమైన వ్యవస్థను నిర్మించిందని, రెప్పపాటు కాలం కూడా కరెంట్ కోతలు లేని ఏకైక రాష్ట్రంగా తెలంగాణను నిలిపిందని ప్రశంసించారు. కేవలం 5 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ వ్యవస్థను కుప్ప కూల్చిందని దుయ్యబట్టారు. గృహ, వ్యవసాయ, పారిశ్రామిక అవసరాలకు సరిపోయే విద్యుత్ సరఫరా చేయడంలో పూర్తిగా విఫలమైందని, తమ చేతగాని తనాన్ని కప్పిపుచ్చుకునేందుకు, ప్రతిపక్షాలు, విద్యుత్ ఉద్యోగులపై రేవంత్ రెడ్డి నిరాధార ఆరోపణ



చేయడం సరికాదని హరీష్ రావు సూచించారు.తెలంగాణ ఉద్యమంలో, తెలంగాణ పునర్ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన విద్యుత్ ఉద్యోగులను చీటికి మాటికి నిందించడం, చర్యలు తీసుకోవడం వారి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయడమేనని ఘాటుగా విమర్శలు గుప్పించారు. విద్యుత్ ఉద్యోగులపై నెపం నెట్టడమే తప్ప కరెంటు కోతలను ఎలా సరిదిద్దాలనే చిత్తశుద్ధి ముఖ్యమంత్రికి లేకపోవడం దురదృష్టకరమైన విషయమని, సిఎం ఇలాంటి చిల్లర మల్లర చేష్టలు మాని కెసిఆర్ హయాంలో రెప్పపాటు కూడా పోని విధంగా 24 గంటల విద్యుత్ ను ఇచ్చినట్టుగా అన్ని రంగాలకు సరఫరా చేస్తే మంచిదన్నారు. ఆయన లాగే అందరూ కుట్రలు కుతంత్రాలకు పాల్పడుతారని సిఎం భ్రమల్లో ఉంటున్నారని, వాటిని వీడి పాలనపై దృష్టి పెడితే మంచిదని హరీష్ రావు చురకలంటించారు.

# కేజ్రీకి బెయిల్ సుప్రీం మామూలు తీర్పు కాదు

**ఢిల్లీ,మే 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** లోక్‌సభ ఎన్నికల్లో ప్రచారం చేయడానికి వీలుగా ఢిల్లీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు దరిమిలా కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా తీవ్ర స్థాయిలో స్పందిస్తూ, సుప్రీం కోర్టు నిర్ణయాన్ని మామూలు తీర్పుగా తాను చూడడం లేదని చెప్పారు. కేజ్రీవాల్‌కు 'ప్రత్యేక ట్రీట్‌మెంట్' లభించిందని దేశంలో పలువురు భావిస్తున్నారని అమిత్ షా నొక్కిచెప్పారు. ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కు అనుకూలంగా తగినన్ని వోట్లు పడినట్లయితే తాను తిరిగి జైలుకు వెళ్లవలసిన అవసరం ఉండదన్న ఆప్ చీఫ్ కేజ్రీవాల్ వ్యాఖ్యపై అమిత్ షాను బుధవారం 'ఎఎన్ఐ' ఇంటర్వ్యూలో ప్రశ్నించారు. 'ఇది స్పష్టంగా సుప్రీం కోర్టును ధిక్కరించడమేనని నేను భావిస్తున్నాను. ఎవరైనా గెలిస్తే వారు దోషులైనా సరే వారిని జైలుకు సుప్రీం కోర్టు పంపదని ఆయన చెప్పజూస్తున్నారు. ఆయనకు బెయిల్ మంజూరు చేసిన న్యాయమూర్తులు తమ తీర్పును ఎలా వాడుకుంటున్నారో లేక దుర్వినియోగం చేస్తున్నారో ఆలోచించవలసి ఉంటుంది' అని హోమ్ శాఖ మంత్రి అన్నారు.సుప్రీం తీర్పుపై మీ అభిప్రాయం ఏమిటన్న ప్రశ్నకు అమిత్ షా సమాధానం ఇస్తూ, 'చట్టాన్ని అన్వయించేందుకు సుప్రీం కోర్టుకు హక్కు ఉంది. ఇది మామూలు లేదా సాధారణ తీర్పు కాదని నా భావన. ప్రత్యేక ట్రీట్‌మెంట్ ఇచ్చారని దేశంలో పలువురు భావిస్తున్నారు' అనిచెప్పారు. తీహార్ జైలులో కెమెరాలు అమర్చారని, వాటి దృశ్యాలను ప్రధాని కార్యాలయానికి నేరుగా పంపారని కేజ్రీవాల్ చేసిన ఆరోపణను అమిత్ షా ఖండిస్తూ, తీహార్ జైలుపై అజమాయిషీ ఢిల్లీ ప్రభుత్వానిది అని స్పష్టం చేశారు. ఆయన అబద్ధాలు చెబుతున్నారని అమిత్ షా ఆరోపించారు. హోమ్ శాఖ మంత్రి ఆప్ చీఫ్‌ను తూర్పారపడుతూ, ఆయన పార్టీ కేవలం 22 సీట్లకు పోటీ చేస్తున్నదని, అయినప్పటికీ ఆయన మొత్తం దేశానికి గ్యారంటీలు ఇస్తున్నారని ఆక్షేపించారు.



# గోవులకు రోడ్లే గోశాల !



- స్పీడ్ బ్రేకర్లుగా మారిన పట్టింపేది?

**పరకాల, మే 15 (పిసిడబ్ల్యూ న్యూస్):**పరకాల పురపాలక సంఘం పరిధిలోని బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ అది. ఇక్కడి నుంచి పరకాల- హుజరాబాద్, అంబాల- హనుమకొండ (వెల్లం పల్లి రోడ్డు) అలాగే పరకాల- హనుమకొండ పరకాల పురపాలక సంఘం పరిధిలోని సిఎస్ఐ కాలనీ ప్రభుత్వ సివిల్ ఆసుపత్రి రోడ్లు నిత్యం రద్దీగా ఉంటాయి. అయితే కొందరు గోవులకు సంబంధించిన యజమానులు తమ పెంపుడు జీవాలైన ఆవులను మందలోకి తోలరు. నడి రోడ్డు మీద వదిలి వేస్తారు. అసలే ఇరుకు రోడ్లు, దీనికి తోడు జన్నెకిడిసి పెట్టిన గోవులు గుంపులుగా నడిరోడ్డు మీద స్వైర వీహారం చేస్తున్నాయి. వాటితో పలువురు వాహన చోదకులు పడిపోయిన సంఘటనలు ఉన్నాయి. గతంలో రోడ్డుమీద సంచరించే గోవుల యజమానులకు పురపాలక సంఘం నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకుంది. ఇష్ట రాజ్యాంగ రోడ్ల వెంట సంచరిస్తున్న గోవులను బంజరు దొడ్డికి తరలించాల్సిన పురపాలక ఇక్కడ చోద్యం చూస్తోందని పలువురు ప్రయాణికులు వాహనదారులు జనం ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పురపాలకులు పశువుల సంచారానికి కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు చెబుతున్నారు. ముఖ్యంగా కొద్ది రోజుల కిందట ఇదే విషయం పత్రికల్లో వచ్చిన కూడా పరకాల మున్సిపాలిటీ కమిషనర్ సీరియస్‌గా తీసుకోవడం లేదని ప్రజలు,వ్యాపారస్తులు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నిక నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**హనుమకొండ ప్రతినిధి, మే 15(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ నెల 27వ తేదీన జరుగనున్న వరంగల్ - ఖమ్మం - నల్గొండ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నిక నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర అదనపు ఎన్నికల అధికారులు లోకేష్ కుమార్, సర్ఫరాజ్ అహ్మద్ అన్నారు.బుధవారం హైదరాబాద్ నుండి పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నికల పోలింగ్ నిర్వహణ ప్రక్రియపై వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉమ్మడి జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ కుమార్, సర్ఫరాజ్ అహ్మద్ మాట్లాడుతూ జంబో బ్యాలెట్ బాక్స్ లు, అదనపు బాలెట్ బాక్స్ లు సిద్ధం చేయాలని తెలిపారు. బ్యాలెట్ బాక్స్ లకు యూనిక్ నెంబర్లు వేయాలని అన్నారు. ప్రతి రోజు ఎన్నికల ప్రవర్తనా నియమావళి నివేదిక అందజేయాలని అన్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ పర్యవేక్షణ



కొనసాగించాలని సూచిం చారు. విధులు కేటాయించిన సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ జారీ చే యాలని సూచించారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్ట ర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ జిల్లాలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. 32 జం బో బాక్సులు, 234పెద్ద బాక్సులు సిద్ధంగా ఉన్నాయని, మరి కొన్ని బ్యాలెట్ బాక్స్ లను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి , డిపిఓ లక్ష్మీ రమాకా ంత్, ఆర్డీవోలు డాక్టర్ కే నారాయణ, వెంకటేష్‌లు పాల్గొన్నారు.

# సామ్రాజ్యలక్ష్మిగా అమ్మవారి ఊరేగింపు

**వరంగల్ ప్రతినిధి, మే 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో భద్రకాళి భద్రేశ్వర శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఈరోజుతో ఆరవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం అమ్మవారికి నాలుగు గంటలకు నిత్యహనికం నిర్వహించిన తదుపరి చతుస్థానార్చన జరిపిన తర్వాత అమ్మవారికి గందోత్సవం సాయంకాలం సాలభంజిక వాహనంపై అమ్మవారిని సామ్రాజ్యలక్ష్మిగా అలంకరించి ఊరేగింపు జరిపారు. అమ్మవారికి చందనోత్సవం జరపడం వల్ల భక్తులకు శ్వాసకోశ సంబంధమైన చర్మ సంబంధమైన ఎలాంటి రుగ్మతలు ఉండవు శాలభంజిక వాహనం మీద 32 మంది దేవకన్యలు వేసే ప్రశ్నల వర్షానికి ప్రత్యుత్తరమిస్తూ ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ తన సర్వజ్ఞత్వాన్ని తెలుపుతుంది. సాలభంజిక వాహనం మీద సేవింపబడుతున్న అమ్మవారిని దర్శిస్తే సకల శక్తులు సమకూరుతాయి. విద్యా, ఐశ్వర్యం, పరా క్రమం, అధికారం అన్ని సమకూరుతాయి సామ్రాజైశ్వర్యం కలుగుతుందని ఆలయ



ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు. దేవాలయానికి చేసిన భక్తులకు ఉచిత ప్రసాద వితరణ, చల్లటి త్రాగునీరు అమ్మవారి దర్శనం తదితర ఏర్పాట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీమతి శేషు భారతి పర్యవేక్షించారు.ఈరోజు కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్ర మరియు వరంగల్ ఉమ్మడి జిల్లా కుమ్మరి సంఘం వారు ఉభయ దాతలుగా వ్యవహరించారు. తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం ఉపాధ్యక్షులు శ్రీ ఆవునూరు రామ్మూర్తి, వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీ రుద్రారపు కుమారస్వామి ప్రజాపతి, శ్రీ కడారి ఓం ప్రకాష్ ప్రజాపతి, శ్రీ తౌటి దేవేందర్ ప్రజాపతి, శ్రీ వడ్లూరి విష్ణు ప్రజాపతి, శ్రీ ఆకారపు రాజగోపాల్ ప్రజాపతి, శ్రీ ఆకారపు శ్రీనివాస ప్రజాపతి, శ్రీ వడ్లూరి సత్యం ప్రజాపతి మరియు ఉర్సు కుమ్మరి సంఘం అధ్యక్షులు శ్రీ ఆవునూరి నాగరాజు, శ్రీ కందికొండ కుమారస్వామి తదితరులు పాల్గొనగా ఈ సేవలు మహా అన్నదానం దాదాపు 700 మందికి అన్నదానం ప్రముఖ పారిశ్రామికవేత్తలు కుమ్మరికుల ముఖ్యులు శ్రీమతి ఆమంచి నాగ పరిమళ ప్రజాపతిలి శ్రీ ఆమంచి రాజ్ ప్రదీప్ ప్రజాపతి శ్రీమతి ఆమంచి అనసూయ ప్రజాప్రతిల సౌజన్యంతో నిర్వహించబడింది.

# రిపోర్టర్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

- నిజాన్ని నిర్భయంగా రాస్తే భౌతిక దాడులు చేస్తారా..?
- బయ్యారం టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి

**బయ్యారం, మే 15(పిసిడబ్ల్యూ న్యూస్):** పత్రికా విలేకరిపై మాజీ నక్సలైట్ మూల్కురి జగ్గన్న అను వ్యక్తి దాడిచేసి నిన్ను చంపుతా అంటూ బెదిరింపులకు దిగడం దూర్మార్గం అని బయ్యారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి అన్నారు.21 సంవత్సరాలు అజ్ఞాత జీవితం గడిపిన వ్యక్తి సభ్య సమాజం తలదించుకొనేలా దాడికి పాల్పడడం సిగ్గుచేటు,పత్రికా స్వేచ్ఛ ను హరించే హక్కు నీకు ఎవరు ఇచ్చారు,గతంలో కూడా కొంత మంది పైన కారణం లేకుండా చెయ్యి చేసుకున్న సందర్భాలు వున్నాయి,విప్లవ బావాలు వున్న వ్యక్తి ఆటవికంగా ప్రవర్తించడం దేనికి సంకేతం,గత రెండు నెలల క్రితం అతని బంధువు ఇసుక మాఫియా చేస్తూ అడ్డంగా పోలీస్ వారికి దొరికి ట్రాక్టర్ పోలీస్ స్టేషన్ లో ఉంచితే అతని ఇంకో బంధువు పత్రికా విలేకరి అని పైరవితో పోలీస్ స్టేషన్లో ట్రాక్టర్ బయటికి తెచ్చింది నిజం కాదా?అది తెలిసి అడ్డంగా దొరికిన ట్రాక్టర్ ఎలా బయటకు వచ్చింది అని పై అధికారులని అడిగిన పాపానికి అట్టి ట్రాక్టర్ పైన ఫైన్ వేసిన విషయం నిజం కాదా?అది మనసులో పెట్టుకొని కొంత కాలంగా రెక్కి నిర్వహించి ఎన్నికల జరుగుతుండగా దిశ రిపోర్టర్ పైన చేయి చేసుకొని విచక్షణ మరచి పశువుగా ప్రవర్తించి సెల్ ఫోన్ ధ్వసం చేసిన సంఘటన లో సాక్షులు వందల్లో వున్నారు.పూర్తి విచారణ చేసి అతని పైన ఎఫ్. ఐ.ఆర్ నమోదు అయ్యింది నిజం కాదా?ప్రతి వ్యక్తికి ఎవరి వ్యక్తిగతం గా ఒక్కొక్క పార్టీకి అభిమానం ఉంటుంది ఆర్ఎస్ఎస్ ముసుగు అంటున్న మీరు మావోయిస్టు ముసుగులో కొనసాగుతూ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసి ప్రజాపంథ పేరుతో కొనసాగుతూ బూర్జవా పార్టీ కాంగ్రెస్ పార్టీకి బహిరంగముగా మద్దతు పలికి కాంగ్రెస్ పార్టీ డబ్బులు పంచుతున్నారు ఏమి చేస్తున్నావ్ అంటూ దాడిచేయడం. ఇంత కన్నా సిగ్గుమాలిన చర్య ఇంకేమైనా వుంటుందా...దిశ ముసుగు అంటున్నవ్ దిశ అనే పేపర్ ముసుగు కాదు అది తెలుసుకో...నిన్న ఒకడు జరిగింది ఒకటైతే వక్రీకరించి రాసాడు,అలాంటి వాళ్ళ పని మేము ఇలానే చేయాలి...దేనికైనా పద్దతి ఉంటుంది,నీకు ఏమైనా ఇబ్బంది కలిగి ఉంటే పిలిచి కూర్చొని పరిష్కారం చేసుకోవాలి కానీ,పశువుల మాదిరిగా భౌతిక దాడులు చేయమని ఏ విప్లవ పార్టీ చెప్పింది.?అజ్ఞతములో ఉన్నప్పుడు నీ బాగోతం ఏజెన్సీ ప్రజలు కథలు కథలుగా చెప్పుకుంటున్నారు, చేసిన తప్పును తప్పు అని ఒప్పుకోకుండా ప్రజలు నవ్వుతారు అనే సోయి లేకుండా మీరు పెట్టిన ప్రెస్ మీట్కి అర్థం వుందా..?అందుకే మిమ్ముల్ని ప్రజలు ఛీదరించుకుంటున్నారు.అయినా మీకు జ్ఞానోదయం కావడం లేదు,ఇట్టి దాడిని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు,తప్పు పడుతున్న,మీరు మాత్రం తప్పుని ఒప్పుకోరు పైగా బుకాయింపు,నిజాన్ని నిర్భయంగా రాస్తే భౌతిక దాడులు చేస్తారా మీ పార్టీ పేరులో వున్న ప్రజాపంథ అనే పదానికి అర్థం చేసుకొని పద్ధతి మార్చుకొని పద్దతిగా మసలుకోకపోతే సరైన గుణపాఠం తప్పదు అని అయన అన్నారు.



# మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు దొంతల శ్రీనివాస్ ఆర్థిక చేయూత



**టేకుమట్ల, 15(పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గర్మిళ్లపల్లి గ్రామంలో చిలుముల నరసమ్మ ఇటీవల మరణించగా డిక్కీ నేషనల్ కోఆర్డినేటర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు దొంతుల శ్రీనివాస్ పరామర్శించి వారి కుటుంబానికి 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. అనంతరం మాట్లాడుతూ మీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ యొక్క కార్యక్రమంలో దొంతల శ్రీనివాస్ తో పాటు దొంతల శ్రీనివాస్ తో పాటు జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, ఏర్పాటు చేసిన విష్ణువర్ధన్ ఉమ్మడి మండలం జడ్పిటిసి పెరకారి విష్ణువర్ధన్ రావు, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి దాసరపు సదానందం, మద్దెల కుమార్, కుల సంఘ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక నిర్వహణకు ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



**వరంగల్ ప్రతినిధి, మే 15 (పీసిడబ్ల్యూ న్యూస్):** బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం హైద్రాబాద్ నుండి వరంగల్- ఖమ్మం-నల్గొండ శాసనమండలి నియోజకవర్గ ఉప ఎన్నిక పోలింగ్ నిర్వహణ ప్రక్రియపై వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉమ్మడి జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆదనవు సీఈఓ లోకేష్ కుమార్, జాయింట్ సీఈఓ సర్ఫరాజ్ అహ్మద్ లు మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీన జరుగనున్న వరంగల్ - ఖమ్మం - నల్గొండ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నికకు జంబో బ్యాలెట్ బాక్స్ లు, అదనపు బాలెట్ బాక్స్ లు సిద్ధం చేయాలని తెలిపారు. బ్యాలెట్ బాక్స్ లకు యూనిక్ నెంబర్లు వేయాలని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు జిల్లాలోని 59 పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. 65 జంబో బాక్సులు, 48 పెద్ద బాక్సులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.

## పోయిన సెల్ ఫోన్‌ను బాధితుడికి అప్పగించిన కురవి పోలీసులు

**కురవి, మే 15(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలో కొన్ని రోజుల క్రితం ఎలక్ట్రిసిటీ లైన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న సమయంలో వెంకటేష్ బైక్ మీద వెళ్తుండగా అతని ఫోన్ అతని జేబులో నుండి అతనికి తెలియకుండా జారిపోయిందని భాదితుడు కురవి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వగా, మొబైల్ ఫోన్ ఆచూకీ కనిపెట్టి కురవి ఎస్సై గోపి, కానిస్టేబుల్ నరేష్ వెంకటేష్ కు శనివారం అప్పగించారు.ఫోన్ ఆచూకీ కోసం కృషి చేసిన కానిస్టేబుల్ నరేష్ ను ఎస్సై గోపి అభినందిచారు. ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నవారు పోలీసు స్టేషన్ లో దరఖాస్తు చేసుకోవాలని, సిఇఐర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్ ఆచూకీ తెలుసుకొని భాధితులకు అందజేస్తామని ఎస్సై గోపి తెలిపారు.



# ప్రజల సమస్యలను పట్టించుకోని మున్సిపల్ అధికారులు ?

- పదవి కుర్చీలను వదిలి పాలకుర్తి ఎమ్మెల్యే వెంట తిరుగుతున్న మున్సిపల్ అధికారులు ?







**తొర్రూర్, మే 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజా సమస్యలను పట్టించుకుంటారా, ప్రజా ప్రతి వెంట తిరుగుతూ ఉంటారా అంటూ పట్టణవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో అనేక సమస్యలు పేరుకు పోతుండగా వాట్ ఇది చూసి చూడనట్లుగా మున్సిపల్ అధికారులు పట్టణ సమస్యలను గాలికి వదిలేస్తున్నారని కంపు కొడుతున్న పురవీధులు చెత్తా చెదారంతో నిండిన మురికి కాలువలు ఇలాంటివేమీ కూడా మున్సిపల్ అధికారులకు ఏమి కనిపించడం లేదా అని పట్టణ వాసులు ప్రశ్నిస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలో ఎన్ని సమస్యలుంటే వీటిని ఎవరు పరిష్కారం చేస్తారని అంటున్నారు. తొర్రూర్ లో కొత్తగా వచ్చిన మున్సిపాలిటీ ఇలా ఉంటే ఈ మున్సిపాలిటీ తోటే వచ్చిన వర్ధన్నపేట మున్సిపాలిటీ ఎంతో అభివృద్ధి చెందుతుందని ఇక్కడ మాత్రం పట్టణం మొత్తం చెత్త కుప్పల మారిందని ఇక్కడి ప్రాంతవాసులే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు కూడా ముక్కున వేలేసుకుంటున్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను పట్టించుకోకుండా మున్సిపల్ సిబ్బంది పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే వెంట తిరుగటం ప్రశ్నించేవారు లేకపోవటంతోనే వారు ఇలా చేస్తున్నారని పట్టణ సమస్యల వారికి పట్టవా అని అంటున్నారు స్థానికులు. ప్రధాన రహదారిలో చేపల మార్కెట్ ఉన్నప్పటికీ రోడ్లకు ఇరువైపులా బహిరంగ ప్రదేశాలలో చేపలను అమ్ముతూ దుర్గంధ భరిత వాతావరణం గా తయారు చేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు ద్విచక్ర వాహనాలకు పార్కింగ్ స్థలం లేకపోవడంతో రోడ్లపై వాహనాలు నిలవడం వరంగల్ నుండి ఖమ్మం వెళ్లే ప్రధాన రహదారి ఒకటే కావటంతో భారీ వాహనాలకు అంతరాయం ఏర్పడుతుందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొద్ది రోజులుగా తొర్రూర్ నుండి నర్సంపేట వెళ్లే ప్రధాన రహదారి అన్నారం మూల మలుపు వద్ద భారీ గుంట ఏర్పడి ద్విచక్ర వాహనదారులు గాయాల పాలవుతున్నారని ఇదే కాకుండా భారీ వాహనాలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇలాంటి సమస్యలు కూడా మున్సిపల్ అధికారులు చూసి చూడనట్లుగా వదిలేస్తున్నారని అంటున్నారు. ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో పండ్ల వ్యాపారస్తులు వీరికి తోడుగా ఆటోలను బస్టాండ్ లోకి వెళ్లే దారి లేకుండా చేస్తున్నారని ప్రయాణికులు వృద్ధులు చిన్న పిల్లలు వెళ్లేందుకు అవస్థలు ఎదుర్కొంటున్నారు. ప్రధాన రహదారులు రోడ్లపైనే వాహనాలు నిరుపేస్తూ పాదచారులు కూడా నడవలేని పరిస్థితిలో రహదారి ఉందని ప్రజలు నడిచే దారిలోనే చిరు వ్యాపారులు వ్యాపారం చేస్తుంటే ప్రజలు నడిచే దారి లేక ప్రధాన రహదారులో ప్రమాదాల గురవుతున్నారని ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు చొరవ తీసుకొని పాదచారులు వెళ్లేందుకు మార్గం సుగమం చేయాలని కోరుతున్నారు.తొర్రూర్ పట్టణంలో నెలకొన్న సమస్యలపై తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ శాంతి కుమారును పి సి డబ్ల్యూ న్యూస్ ప్రతినిధి వివరణ కోరగా పట్టణంలో నెలకొని ఉన్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని వీటితోపాటు వారం రోజులలో అన్నారం మూల మలుపు వద్ద రోడ్డు మరమ్మతులు చేయిస్తామని వివరణ ఇచ్చారు.

# కులనిర్మూలన సిద్ధాంత వైతాళికుడు మారోజు వీరన్న

- కాకి భాస్కర్, బహుజన కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోడకండి రాంబాబు - భవిష్యత్తు కాలాన్ని ప్రభావితం చేసిన కామ్రేడ్ మారోజు వీరన్నకు విప్లవ జోహార్లు



**ఖమ్మం, మే 15 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ఖానాపురం హవేలీ లింగన బోయిన లక్ష్మణ్ అధ్యక్షతన పూలే అంబేద్కర్ అధ్యయన వేదికలో మే 16 మరోజు వీరన్న వర్ధంతి సందర్భంగా కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పీ.డి.ఎస్.యు మాజీ నాయకులు కాకి భాస్కర్ హాజరై మాట్లాడుతూ... మారోజు వీరన్న ఓ సిద్ధాంతకర్త అని అతను ఈ దేశాన్ని విముక్తి చేసే సిద్ధాంతాన్ని రాశాడని అన్నారు. ఆనాడు లెనిన్ రష్యాలో ఏం చేయాలని రాస్తే, మారోజు ఇండియాలో ఏం చేయాలని ఓ పుస్తకాన్ని రాశాడన్నారు. సాంప్రదాయ కమ్యూనిస్టులను చీల్చి చెండాడారన్నారు. ఈ దేశంలో కులం ఉందని ఇది కులవర్గ సమాజమని, మీరు మాత్రం వర్గ సమాజం అనడం వెనక పెద్ద కుట్ర దాగి ఉందని, మీరంతా అగ్రకులాలే, పార్టీలో నిర్ణయాలు చేసే అధికారంలో ఉండబట్టే మీరు పూలే, అంబేద్కర్లను విస్మరించారన్నారు. అందుకే ఈ దేశంలో విప్లవం విజయవంతం కావడం లేదని ఆ పార్టీలను ప్రజల సమక్షంలో ఎండగట్టాడన్నారు. అంతా మాత్రమే కాదు అణగారిన కులాలను కూడగట్టి సంఘాలను నిర్మించి ఈ రాజ్యంపై తిరుగుబాటు చేయించిన కులనిర్మూలన సిద్ధాంత వైతాళికుడు కామ్రేడ్ మారోజు వీరన్న అని కొనియాడారు. దళిత బహుజన పితామహుడని అంతటి మహనీయుని చంద్రబాబు పొట్టన పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. బహుజన కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోడకండి రాంబాబు మాట్లాడుతూ... 1996 ప్రాంతంలోనే సామాజిక తెలంగాణ కోసం గళం విప్పిన వాడు మారోజు వీరన్న అన్నారు. చిన్న రాష్ట్రాల్లోనే అణగారిన కులాలకు అభివృద్ధి జరుగుతుందని చెప్పిన అంబేద్కర్ మాటలను కొనసాగింపుగా సామాజిక తెలంగాణ పేరుతో 3000 సభలు నిర్వహించి సూర్యాపేటలో ఆగస్టు 10, 1997న భారీ బహిరంగసభను నిర్వహించి తెలంగాణ ప్రజల్లో ఉన్న రాష్ట్ర కాంక్షను ఈ సమాజానికి చూపించాడన్నారు. ఈ ప్రభంజనం చూసి తట్టుకోలేక ఆంధ్ర కమ్మ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు మారోజును ఇలానే వదిలేస్తే పెద్ద నష్టమే జరుగుతుందని బావించి అత్యంత కిరాతకంగా మారోజుని హత్య చేయడం జరిగినదని ఆరోపించారు. ఆ దుర్మార్గులు మారోజుని భౌతికంగా దూరం చేశారేమో కానీ దళిత బహుజన జాతుల్లో ఏప్పటికి బ్రతికే ఉంటాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల గుతప్పదెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ధారా వెంకయ్య, సేవాలాల్ నాయకులు బానోత్ కిషన్ నాయక్, కంటెస్టింగ్ పార్లమెంట్ అభ్యర్థి ఆంతోని సురేష్ డక్కలి, కొంగర శ్రీను, కుమ్మరి ప్రభాకర్ తదిరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యానికి మేలు చేసే తాటి ముంజలు అంటే అందరికీ ఇష్టమే...

- పల్లెల నుంచి పట్టణానికి తీసుకొచ్చే అమ్ముతున్న దృశ్యం





**తొర్రూర్, మే 15 (పీసీడబ్ల్యు న్యూస్):** వేసవిలో మే నెల అంటే అందరికీ గుర్తు వచ్చేది తాటి ముంజలు. వీటి కొరకు పట్టణవాసులు ఎదురు చూస్తూ ఉంటారు. ఆరోగ్యానికి మేలు చేసే ఎన్నో గుణాలున్న తాటి ముంజలు అంటే ప్రతి ఒక్కరికి ఇష్టం అవి తినాలని ఉన్నప్పటికీ దొరికేది మాత్రం కొందరికే. తాటి ముంజ లో ఉన్న ఔషధ గుణాలను ఒకసారి తెలుసుకుందాం. తాటి ముంజలలో విటమిన్ కే ,ఫైబర్ ,విటమిన్ ఏ వంటి పోషకాలు కలిగి ఉంటాయి. వాతావరణం వేడిగా ఉన్నప్పుడు మన శరీరాన్ని ఇవి తింటే చల్ల పరుస్తాయి. వేసవిలో చాలామంది వారి వేడిని తగ్గించుకునేందుకు చల్లటి పానీయాలు తీసుకుంటారు అప్పటివరకు ఉపశమనం కలిగిస్తుంది .కానీ అవి కెమికల్ తో ఉండి శరీరానికి హాని చేస్తాయి. ఈ తాటి చెట్టు వలన తాటి ముంజలు కాకుండా ఎన్నో రకాల ఉపయోగాలు చెట్టు నుండి ఉపయోగిస్తారు. పూర్వకాలంలో శాగ బాగా ఉన్న చెట్టును మధ్యలోకి నాలుగు భాగాలు చేసి ఇంటి పై కప్పు దూలంగా ఉపయోగించేవారు అలాగే ఇంటికి అడ్డ పట్టీలుగా ఉపయోగించేవారు ఇదే కాకుండా తాటి కమ్మలను ఇంటికి పైకప్పుకు ఉపయోగించడం వలన లోపల చల్లగా పేద తీర్చుకునేవారు. లేత తాటి కమ్మలు విసన కర్రల అల్లి వేసవిలో కరెంటు లేని సమయంలో వీటిని ఫ్యాన్ లాగా ఉపయోగించేవారు. తాటి చెట్టు నుండి వచ్చే నీరా వలన ఆరోగ్యానికి ఎంతో మేలు చేయడమే కాకుండా కిడ్నీలో రాళ్లు ఉన్నవారు నీరాను సేవిస్తే తొలగిపోతాయి. తాటికల్లు శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. ఇన్ని గుణాలున్న తాటి చెట్టులో ఎన్ని ఉపయోగం ఉన్నాయో చూడండి.



## సంతాప సభలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం







**గంగాధర మే 15(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లాచొప్పదండి మండల కేంద్రానికి చెందిన జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల విద్యాధికారి బత్తుల భూమయ్య గారు ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయ ఉద్యోగ, దళిత ప్రజాస్వామ్యక, స్వచ్ఛంద సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంతాప సభ కార్యక్రమంలో పాల్గొన్న చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం







**గంగాధర, మే 15(పిసిడబ్ల్యూ న్యూస్):** చొప్పదండి మండలం చిట్యాలపల్లి గ్రామంలో జరుగుతున్న ఎల్లమ్మ తల్లి పట్నాల కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం , కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన కొత్తూరి దీపక్– వైశాలి గార్ల వివాహనికి హాజరై నూతన వధువువరులను ఆశీర్వదించిన నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం బోయినిపల్లి మండలం అనంతపల్లి గ్రామంలో శ్రీ బీరప్ప కామరాతి జాతర కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాదావత్ సాకుకూ ఘన నివాళులు

**ఖమ్మం, మే 15 (పిసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ( ఆసిఫాబాద్ ) శంకర్ నాయక్ మాతృమూర్తి బాదావత్ సొకు పెద్దకర్మ బుధవారం మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం లచ్య తండా ( గొల్ల చర్ల ) లో జరుగగా పలువురు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. వైరా మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ , లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు బద్రు నాయక్, నాయకులు రవీంద్ర నాయక్ , వీరన్న నాయక్ , వీరనారి మణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భుఖ్య ఉపేంద్ర బాయి , నాయకులు జ్యోతి, చందులు బాదావత్ సొకు పెద్ద కర్మ లో పాల్గొని , ఆమె చిత్రపటానికి పూలమాలలు సమర్పించి, ఘనంగా నివాళులర్పించారు.



# మాట్లాడుకుందాం రండి...!

**- నాలుగురోజుల పాటు పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన - ఒక్కో రోజు ఒక్కో మండలంలో... - 17న ఖమ్మం రూరల్, 18న నేలకొండపల్లి - 19న తిరుమలాయపాలెం, 20న కూసుమంచి - ఆయా మండలాల్లోని ప్రతి గ్రామంలో 20నిమిషాల పాటు సమావేశం - ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు పొంగులేటి సరికొత్త పంథా**




**ఖమ్మం, మే 15 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సరికొత్త పంథాకు శ్రీకారం చుట్టారు. క్యాంపు కార్యాలయానికి బాధితులను రప్పించుకునే అవసరం లేకుండా పాలేరు నియోజకవర్గ ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకునేందుకు ఆయా గ్రామాల్లో పర్యటించనున్నారు. తొలి విడతలో ఈనెల 17 నుంచి 20వ తేదీ వరకు వరుసగా నాలుగు రోజుల పాటు పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఎంపిక చేసిన పలు గ్రామాల్లో పర్యటించేలా ప్రణాళిక రూపొందించుకున్నారు. 17న ఖమ్మం రూరల్, 18న నేలకొండపల్లి, 19న తిరుమలాయపాలెం, 20న కూసుమంచి మండలాల్లో ఆయన పర్యటన సాగనుంది.

### ప్రజల వద్దకే పాలన అనే రీతిలోనే..

ఖమ్మం మే 15 (పీసీ డబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచి ప్రజల వద్దకే పాలన అందిస్తామని, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ బాధితులు తిరగాల్సిన అవసరం లేదని చెబుతూ వస్తోంది. ఇదే తరహాలో మంత్రి పొంగులేటి సైతం తనను ఎమ్మెల్యేగా గెలిపించి శాసనసభకు పంపించిన పాలేరు నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోవడానికి ప్రజల వద్దకు వెళ్లేలా నిర్ణయం తీసుకున్నారు. నేరుగా కలిసి.. వారు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను తెలుసుకుని వీలైతే అక్కడికక్కడే పరిష్కారం చూపేలా ప్రణాళిక రూపొందించుకున్నారు.

### ఒక్కో గ్రామంలో ఇరవై నిమిషాలు

నియోజకవర్గ వ్యాప్తంగా నాలుగు మండలాలు ఉండగా ఒక్కో మండలంలో ముప్పైకి పైగా గ్రామాలున్నాయి. కాగా వాటిలో తొలి విడతలో ప్రతి మండలంలో 15 నుంచి 18 గ్రామాల్లో పర్యటించనున్నారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం సైతం స్థానిక ప్రజలతో కలిసి చేసేలా కసరత్తు జరుగుతోంది. ఒక్కో గ్రామంలో ఇరవై నిమిషాల పాటు సమావేశం ఏర్పాటు చేయనున్నారు. ఆ సమావేశంలోనే బాధితుల నుంచి వినతులను స్వీకరించి, సత్వర పరిష్కారం చూపే ప్రయత్నం చేయనున్నారు.

---

# సీనియర్ జర్నలిస్ట్ అయోధ్య రామయ్య, బయ్యారం రిపోర్టర్ నాయని ఇంద్రయ్యపై జరిగిన దాడిని ఖండిస్తున్నాం

**- తెలంగాణ ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఏ అజీమ్**




**బయ్యారం, మే 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** సీనియర్ జర్నలిస్ట్ అయోధ్య రామయ్య మరియు బయ్యారం రిపోర్టర్ నాయని ఇంద్రయ్య పై జరిగిన దాడిని తెలంగాణ ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఏ అజీమ్ ఖండించారు.ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్యలో వారదులుగా ఉంటూ ప్రజల గొంతుకను ప్రభుత్వము వరకు చేర్పించే జర్నలిస్టు మిత్రులపై దాడులు జరగడం గమన్వార్యం.జర్నలిస్ట్ వృత్తిలో ఉంటున్నటువంటి వారు జీతభత్యాలు లేకుండా, స్వార్థం లేకుండా ప్రజల సమస్యలను ప్రభుత్వం వరకు చేర్చి ఆ సమస్యల పరిష్కారానికి వారి పాత్ర చాలా ప్రాముఖ్యమైనది అటువంటి జర్నలిస్టులపై దాడులు చేయడం జర్నలిస్టులకు ఇబ్బంది కలిగించడం చాలా బాధాకరం స్వేచ్ఛగా వార్తలను రాసే జర్నలిస్టుల పై ఇక ముందు ఎటువంటి దాడులు జరగకుండా ప్రభుత్వాలు చట్టపరమైన సహాయ సహకారాలు అందించాలని దాడులు చేసినటువంటి వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచిన ఈవీఎంలు, ఎన్నికల సామాగ్రిని పరిశీలించిన కలెక్టర్








హనుమకొండ ప్రతినిధి, మే 15 (పీసీడబ్ల్యూ న్యూస్): వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని స్ట్రాంగ్ రూములలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికలలో వినియోగించిన ఈవీఎంలు, ఎన్నికల సామగ్రిని భద్రపరచగా హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ బుధవారం తనిఖీ చేశారు. హనుమకొండ జిల్లా పరిధిలోని పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాలకు సంబంధించిన స్ట్రాంగ్ రూములను కలెక్టర్ పరిశీలించి అక్కడి రికార్డులను తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూముల వద్ద భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంలు, ఎన్నికల సామగ్రిని భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల షట్టర్ల తాళాలకు వేసిన సీళ్ల ను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈవీఎంలు, ఎన్నికల సామగ్రి భద్రపరిచిన స్ట్రాంగ్ రూములకు సంబంధించిన లాగ్ బుక్ లను పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద ఉన్న సీసీ కెమెరాల పర్యవేక్షణకు సంబంధించిన వాచ్ రూమ్ ను కలెక్టర్ పరిశీలించారు. పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాలకు సంబంధించిన స్ట్రాంగ్ రూములు, భద్రత ఏర్పాట్లు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, రికార్డుల నిర్వహణ వివరాలను ఆయా నియోజకవర్గాల ఏఆర్వోలు డాక్టర్ కె.నారాయణ, వెంకటేష్ లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్లు విజయ్ కుమార్, జగన్మోహన్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చింత మురళిని సన్మానించిన జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి మహమ్మద్ అంకూస్







హనుమకొండ ప్రతినిధి, మే 15(పిసిడబ్ల్యూ న్యూస్): సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ సికింద్రాబాద్ డివిజనల్ డిప్యూటీ సెక్రటరీగా నియామకమైన కాజీపేట వాస్తవ్యులు రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ యూనియన్ నేత చింత మురళి ని కాజీపేట రైల్వే సంఘ్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మహమ్మద్ అంకూస్ శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. మహమ్మద్ అంకుస్ మాట్లాడుతూ.. కాజీపేట రైల్వే జంక్షన్ అభివృద్ధికి, కార్మికుల హక్కుల సాధనలో చింతా మురళి కృషి చేయాలని కోరుతూ గతంలో వారు చేసిన సేవలను గుర్తించి ఈ పదవి బాధ్యతలు ఇచ్చారని, వారి కృషి ఫలితమేనని వారికి ఈ సందర్భంగా హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ నేతలు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

**మల్కాజిగిరి,మే 15(పిసిడబ్ల్యూ న్యూస్):** భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం ఈస్ట్ ఆనంద్‌బాగ్‌లోని శ్రీ గణపతి దేవాలయ సప్తమి వార్షికోత్సవంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ నియోజక వర్గంలోని అన్ని దేవాలయాలలో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మురుగేష్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, దేవాలయ కమిటీ సభ్యులు రామచంద్రమూర్తి, భాస్కరరావు, వెంకటరమణ, రాధకృష్ణ, భీమ శంకర్, శివరామకృష్ణ, నాయకులు ఉపేందర్‌రెడ్డి, చిన్నయాదవ్, నవీన్‌యాదవ్, సూర్యప్రకాష్, అరుణ్, తేజరావు, శ్రీధర్, భరత్, వైశాలి, సూర్యకుమారి, రజిత, కవిత తదితరులు పాల్గొన్నారు.



# డివిజన్ నాయకులతో, కార్యకర్తల తోటి తాండ్ర వినోద రావు



**ఖమ్మం, మే 15 (పిసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):**ఖమ్మం నగరంలోని 25 , 26 , 37 , 39 , డివిజన్ ముఖ్య నాయకులు , కార్యకర్తలతోటి ఖమ్మం పార్లమెంటరీ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి శ్రీ తాండ్ర వినోద రావు ఆత్మీయ సమావేశము ఘనంగా నిర్వహించడం జరిగినది. శ్రీ తాండవినోద రావు మాట్లాడుతూ ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా భారతీయ జనతా పార్టీ గెలుపును ఎవరు ఆపలేరని ఖమ్మంలో కూడా కమలం వికసిస్తుందని ధీమా వ్యక్తం చేయడం జరిగినది . ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని అన్నారు . ఒక్క అవకాశం వస్తే ఖమ్మం జిల్లా ప్రజలకు ఎల్లవేళలా తన సేవలు అందిస్తానని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మారుతి వీరభద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తాండ్ర వినోద రావు సతీమణి శ్రీమతి వినీలా లక్ష్మీ కుమారి , సీనియర్ నాయకులు గింట్యాల విద్యాసాగర్ , మందా సరస్వతి , బోయినపల్లి చంద్రశేఖర్ , పిల్లలమర్రి వెంకటనారాయణ , నరేష్ , డీకొండ శ్యాంసుందర్ , చింతమల్ల వీరస్వామి , దాసరి మధుసూదన్ రావు , డోకుపర్తి రవీంద్ర కుమార్ , కొంకిమళ్ళ మృత్యుంజయ రావు , పోలిశెట్టి పద్మావతి , సోడే ధర్మేందర్ , ధారా శ్యాము , రామారావు , గోలి ఫణి కుమారి , మన్యం నాగమణి , బండారు శ్రీనివాసరావు , ఆకుల మురళి చౌడవరపులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించుకోవాలి

**- ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకులు , కార్యకర్త కంకణం కట్టుకోవాలి**

**- మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలుపుకు సహకరించాలి**

**- 48వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు అల్లే సాయికిరణ్**



**ఖమ్మం, మే 15 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):**ప్రశ్నించే గొంతుక నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి , గత ప్రభుత్వంలో జరిగిన అరాచకలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు నుంచి నిజమైన జర్నలిస్టుగా ప్రజలకు వివరించిన తీన్మార్ మల్లన్న ను కాంగ్రెస్ పార్టీ గుర్తించి ఖమ్మం – నల్గొండ – వరంగల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమించడం చాలా సంతోషకరమైన విషయం అని. దీనిలో భాగంగానే ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులను గుర్తించి ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకులు , కార్యకర్త సైనికుల పనిచేస్తూ తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఎమ్మెల్సీ ఓట్లు వేసే విధంగా సహకరించాలని ఖమ్మం 48వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు అల్లే సాయికిరణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు , కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# కోరం పుల్లయ్యకు నివాళులర్పించిన మంత్రి తుమ్మల

**ఇల్లందు,మే 15(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇల్లందు నియోజక వర్గం టేకులపల్లి మండలం కోయగూడెం లో ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య తండ్రి దశదిన కర్మ కు హాజరై వారి చిత్రపటానికి పూలతో నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మహబూబాబాద్ శాసన సభ్యులు భూక్య మురళి నాయక్,వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్,జిల్లా అధ్యక్షులు పువ్వాల్ల దుర్గ ప్రసాద్,జిన్నారెడ్డి భరత్ చంద్ర రెడ్డి,కనగాల పేరయ్య, మూల మధుకర్ రెడ్డి తదితర కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## కలెక్టర్‌ను వేడుకుంటున్న సర్పంచులు




**నడికూడ, మే 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** గత ప్రభుత్వం విద్యను అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో మన ఊరు మనబడి ప్రారంభించడం జరిగింది. అందులో భాగంగా నడి కూడా మండల కేంద్రంలో మన ఊరు మనబడి జిల్లా కలెక్టర్ మేరకు జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ మరియు ఎంపీపీ ఎస్ స్కూల్ సెలెక్ట్ కావడం జరిగింది. అందులో భాగంగా జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్లో



ఎలక్ట్రిషన్ క్లాస్ రూమ్ రిపేర్ డైనింగ్ హాల్ టాయిలెట్లు కాంపౌండ్వాల్ అభివృద్ధి కోసం నిధులు కేటాయించడం జరిగింది. కేటాయించిన నిధులను కలెక్టర్ స్పెషల్ ఆఫీసర్ పెట్టి గత సర్పంచులను పనులు చేయించి సంబంధిత అధికారులచే రికార్డు చేపిస్తూ రికార్డు ప్రకారం బిల్లులు చెల్లించుకుంటూ పనులు చేయించడం జరిగింది. మిగిలిపోయిన పనులు పూర్తి చేసిన తర్వాత రికార్డు చేయడం జరిగింది రికార్డు ప్రకారం కలెక్టర్ గత సంవత్సరం ఆగస్టు ఎఫ్ టి ఓ జనరేటర్ చేయడం జరిగింది. ఎంపీపీ ఎస్ స్కూల్ శిథిల వ్యవస్థలో ఉన్న క్లాస్ రూమ్స్ టైలర్స్ కాంపౌండ్ వాల్స్ నిర్మాణం కోసం ఈజీఎస్ మరియు ఎస్ ఎఫ్ సి నిధులు మంజూరు చేయడం జరిగింది. ఈజీఎస్ నిధుల నుండి కాంపౌండ్ వాల్ టాయిలెట్స్ పూర్తి చేయడం జరిగింది ఎస్ ఎఫ్ సి నుండి నూతన తరగతి గదులను నిర్మించడం జరిగింది. వీటిని సంబంధిత ఇంజనీర్ అధికారులు రికార్డ్ చేసి ఆన్లైన్ చేయడం జరిగింది. చేసిన పనులకు ఈజీఎస్ నిధులు విడుదల వారిగా రావడం జరుగుతుంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం చేసిన పనులకు నిధులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల చేసిన పనులు సర్పంచులు అప్పులు తెచ్చి ఇబ్బందులు పడుతున్న తరుణంలో చేసిన వాళ్లకు నిధులు ఇవ్వకుండా ఇప్పుడున్న ప్రభుత్వం మన ఊరు మనబడి పక్కకు పెట్టి ఇప్పుడు అమ్మబడి ఆదర్శ పాఠశాల పెట్టి తూతూ మంత్రంగా చేసిన పనులకు బిల్లులు ఇవ్వలేక ఇప్పుడున్న ప్రభుత్వం పేరు కోసం మోసం చేయడం వల్ల సర్పంచులు చేసిన పనులకు బిల్లులు రాక అయోమయంలో ఉన్నారు. కాబట్టి మాకు ఎన్ని గవర్నమెంట్ మారిన మేము అధికారులను నమ్మి పనులు చేస్తాము. కాబట్టి వెంటనే కలెక్టర్ స్పందించి ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి మా బిల్లులు ఇప్పించగలరని కోరుచున్నాము.



# మోడీ 'వెళ్లిపోతున్న ప్రధాని' : జైరాం రమేశ్

**న్యూఢిల్లీ,మే 15(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇంతవరకు జరిగిన పోలింగ్ పరిస్థితుల బట్టి దక్షిణ భారతం నుంచి బీజేపీ తుడిచిపెట్టుకుపోతోందని స్పష్టమవుతోందని ఇక దేశంలో మిగతా భాగంలో సగానికి సగం బీజేపీ తగ్గిపోతుందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ బుధవారం అంచనా వేశారు. నరేంద్రమోడీని "మాజీ కానున్న ప్రధాని " గా సంబోధించారు. రాంచీలో విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ ఓటర్లను మతం పేరుతో విభజించారని, ఇప్పుడు హిందూ ముస్లిం విభజన రాజకీయాలు తానెప్పుడూ చేయలేదని అబద్ధాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. మోడీ వెళ్లిపోతున్న ప్రధానిగా పోలింగ్ మొదటి దశల తరువాత ఆయన నిరాశానిస్పృహలు చెబుతున్నాయని అలాగే అమిత్‌షా కూడా వెళ్లిపోతున్న హెూం మంత్రి అని జైరామ్ రమేశ్ వ్యాఖ్యానించారు. జూన్ 4 తరువాత ఈ అబద్ధాల మహమ్మారిని దూరం చేస్తామని పేర్కొన్నారు. "మోడీ కీ గ్యారంటీ " చదునుగా పడిపోయిందని, వికిసిత్ భారత్ గురించి మాటే లేదని , హిందూముస్లిం చుట్టూ బీజేపీ ప్రచారం



సాగుతోందని వ్యాఖ్యానించారు. కేంద్రంలో తరువాతి ప్రభుత్వాన్ని ఇండియా కూటమి ఏర్పాటు చేస్తుందన్నారు. దేశం మొత్తం మీద కులగణన జరుగుతుందని చెప్పారు. ఎస్‌సి, ఎస్‌టి, వెనుకబడిన వర్గాలను సరిగ్గా గుర్తించడానికి కులగణన అవసరమని పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వం ఈడీ, సిబిఐ, ఐటి విభాగాలను చాలా చెడుగా దుర్వినియోగం చేసిందని, కాంగ్రెస్ అధికారం లోకి వచ్చేలా ఓటు వేస్తే ఆ విభాగాల అధికారాలను తిరిగి ప్రక్షాళన చేయడమౌతుందన్నారు. భూసేకరణ చట్టాలు బలహీనంగా ఉన్నందున పెట్టుబడిదారులు ప్రయోజనం పొందుతున్నారని ఆరోపించారు. సంపదను తిరిగి పంపిణీ చేస్తామని కాంగ్రెస్ ఏనాడూ చెప్పలేదని, అందర్నీ కలుపుకుని పంపిణీ చేస్తామని చెప్పిందని వివరించారు. బీజేపీ తన నినాదం "400పార్ "ను విస్మరించిందని, " మా 400 పార్ దినసరి వేతనం రూ. 400 గురించి అని, ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ కార్మికులకు కూడా ఇది వర్తిస్తుందన్నారు. అదానీ అంబానీ లను రాహుల్ గాంధీ దూషించకుండా ఉండడానికి వారి నుంచి కాంగ్రెస్ టెంపోలోడుతో నగదు అందుకుందని ప్రధాని మోడీ ఆరోపణలను ప్రస్తావిస్తూ దీన్ని రుజువు చేయడానికి ఈడీ, సిబిఐలను బీజేపీ ఎందుకు ఉపయోగించడం లేదని వ్యాఖ్యానించారు.

# మైనారిటీలకు బడ్జెట్‌లో 15 శాతం వాటా ఇవ్వాలట

**న్యూఢిల్లీ,మే 15(పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ గతంలో పాలించినపుడు మైనారిటీల కోసం ప్రభుత్వ బడ్జెట్‌లో 15 శాతం కేటాయించాలని భావించిందని, అయితే బడ్జెట్‌ను విభజించడానికి కాని మత ప్రాతిపదికన ఉద్యోగాలు, విద్యలో రిజర్వేషన్లు కల్పించడానికి తాను అమనుమతించబోనని ప్రధాని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. ఉత్తర మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలోగల పింపల్‌గావ్ వద్ద బుధవారం ఒక ఎన్నికల ప్రచార సభలో ప్రధాని ప్రసంగిస్తూ మతం పేరిట బడ్జెట్‌ను విభజించడం ప్రమాదమని అన్నారు. ఉద్యోగాలు, విద్యలో మత ప్రాతిపదికన రిజర్వేషన్లను రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గట్టిగా వ్యతిరేకించారని మోడీ చెప్పారు. తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు కాంగ్రెస్ ఈ ప్రతిపాదన తీసుకువచ్చిందని, దీన్ని బిజెపి గట్టిగా వ్యతిరేకించడంతో అది అమలు కాలేదని మోడీ తెలిపారు. అయితే ఈ ప్రతిపాదనను మళ్లీ తీసుకురావాలన్నది కాంగ్రెస్ ఆలోచనగా ఆయన చెప్పారు.'మత ప్రాతిపదిక రిజర్వేషన్లను అంబేద్కర్ వ్యతిరేకిస్తే ఎస్‌సి, ఎస్‌టి, ఓబిసిల రిజర్వేషన్ల హక్కులను లాక్కుని వాటిని ముస్లింలకు కట్టబెట్టాలని కాంగ్రెస్ భావిస్తోందని ఆయన ఆరోపించారు. సమాజంలోని అణగారిన వర్గాల హక్కులకు మోడీ చైకీదార్(కాపలాదారు) అని ఆయన ప్రకటించారు. వారి హక్కులను లాక్కోవడానికి కాంగ్రెస్‌కు ఎప్పటికీ అనుమతించబోమని ఆయన చెప్పారు. దేశం కోసం కఠిన నిర్ణయాలు తీసుకునే ప్రధానమంత్రిని ఎన్నుకోవడం గురించి ఈ లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. గత పదేళ్లలో తన ప్రభుత్వం మతాలకు అతీతంగా అందరికీ ఉచిత రేషన్, మంచీనరు, విద్యుత్, ఇళ్లు, గ్యాస్ కనెక్షన్లు అందచేసిందని మోడీ తెలిపారు. సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరి కోసం రూపొందించినవని ఆయన తెలిపారు. ఎన్‌సిపి అధ్యక్షుడు శరద్ పవార్‌ను పరోక్షంగా ప్రస్తావిస్తూ, కాంగ్రెస్ దారుణంగా ఓడిపోతుందని మమహారాష్ట్రకు చెందిన ఇండియా కూటమి నాయకుడు ఒకరిని తెలుసునని, అందుకే చిన్న పార్టీలన్నీ కాంగ్రెస్‌లో విలీనం కావాలని సూచించారని మోడీ వ్యాఖ్యానిం చారు. కనీసం ఈ రకంగానైనా కాంగ్రెస్ ప్రతిపక్షంగా నిలబడుతు ందని ఆయన వ్యాఖ్యానించారు.




నకిలీ శివసేన(ఉద్ధవ్ థాక్రే) కాంగ్రెస్‌లో విలీనమైతే తాను బాలాసాహెబ్ థాక్రేను గుర్తు చేసు కుంటానని, అయోధ్యలో భవ్యమైన రామాలయాన్ని, జమ్మూ కశ్మీ రులో 370 అధికరణ రద్దు గురించి ఆయన కలలు కన్నారని మోడీ చెప్పారు.

# ఉపాధ్యాయులపై దాడి సరైనది కాదు

**- పిఆర్‌టియు నడికూడ మండల శాఖ అధ్యక్షులు- అచ్చ సుదర్శన్**



**నడికూడ, మే 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎలక్షన్ కమిషన్ నిబంధనల ప్రకారం ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఏక రీతిన టిఏ, డిఏ చెల్లించాలని అడిగినందుకు ఉపాధ్యాయులపై పోలీసులతో లాఠి చార్జి



Read: Instruction of the Chief Electoral Officer, Telangana State, Hyderabad through video conference dated : 10-05-2024

&&&

RDER:

Vide reference read above, the Election Commission has issued rtain instructions towards payment of remuneration, TA / DA to the icers on election duties. In order to conduct free, fair and peaceful elections e undersigned reiterates the instructions issued by the Election Commission d hereby instructed to follow the below rate chart during payment of muneration, TA/DA to personnel on election duty.

ble 1:

**REMUNERATION TO POLLING STAFF**

| Particulars | TA-DA amount per day | TA-DA No of Days | TA-DA Total amount | Lunch Pack | Total |
|---|---|---|---|---|---|
| POS | 600 | 5 | 3000 | 150 | 3150 |
| APOS | 600 | 5 | 3000 | 150 | 3150 |
| OPOS-1 | 400 | 4 | 1600 | 150 | 1750 |
| OPOS-2 | 400 | 4 | 1600 | 150 | 1750 |
| OS | 300 | 2 | 600 | 0 | 600 |
| | **2300** | | **9800** | **600** | **10400** |

చేయించడం సరైనది కాదని పిఆర్టియు నడికుడ మండల శాఖ అధ్యక్షులు అచ్చ సుదర్శన్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఒకే రకమైన రెమ్యూనరేషన్ ఇవ్వాలని, పిఒ, ఎపిఒ లకు రోజుకు రూ 600, ఒపిఒ లకు రూ 400 రాష్ట్ర ప్రభుత్వం జిఒ నెం. 691 ని ఈ నెల 11 న విడుదల చేసింది. ఆ ఉత్తర్వుల ప్రకారమే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పార్లమెంట్ నియోజకవర్గాల్లో పిఒ, ఎపిఒలకు రూ 3150 లు చెల్లించగా, నారాయణఖేడ్ లో రూ 2400 మాత్రమే ఇచ్చారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాలకు విరుద్ధంగా సంగారెడ్డి జిల్లాలోని ఐదు అసెంబ్లీ సెగ్మెంట్లలో తక్కువ పారితోషకం చెల్లించడం సరైనది కాదని అన్నారు.ఒకే పార్లమెంట్ నియోజకవర్గంలో రెమ్యూనరేషన్ చెల్లింపులో తేడా ఎందుకని ప్రశ్నించినందుకు ఉపాధ్యాయులు, ఉద్యోగుల పై ఎవరి ఆదేశాల మేరకు కానీ పోలీసులు విచక్షణా రహితంగా లాఠీచార్జి చేసి ఉపాధ్యాయులను గాయపరిచారు. ఇక ముందు ఇలాంటి సంఘటనలు ఎప్పుడు ఎక్కడ జరగకుండా అదేవిధంగా ఎలక్షన్స్ అయిన రోజే ఎన్నికల్లో పాల్గొన్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు అటెండెన్స్ సర్టిఫికెట్ ఇప్పించే విధంగా ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకోవాలని కోరారు.

## మరో రెండు రోజులు వర్షాలే



**హైదరాబాద్,మే 15(పిసిడబ్ల్యూ న్యూస్):** రాగల రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. గురువారం రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు మెరుపులుతోపాటు గంటకు 40కి.మి వేగంతో వీచే ఈదురుగాలుతో కూడిన వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్టు తెలిపింది. పశ్చిమ విదర్భ దాని పరిసర ప్రాంతాల్లో ఏర్పడిన ఆవర్తనం బుధవారం విదర్భ పరిసర ప్రాంతాల్లో సగటు సముద్రమట్టానికి 0.9 కి.మి ఎత్తులో కేంద్రీకృతమై ఉన్నట్టు తెలిపింది. దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు చోట్ల వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్టు వివరించింది.కొమరంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం,ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్ ,హన్మకొండ, జనగాం, యాద్రాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చెల్ మల్కాజిగిరి ,వికారాబాద్, సంగారెడ్డి ,మెదక్ ,మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట్, జోగులాంబగద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. బుధవారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం కురిసింది. సిర్పూర్‌లో అత్యధికంగా 37.3 మి.మి వర్షం కురిసింది. కొనసమందర్‌లో 34, జంబుగలో 29.3, పెద్ద కొప్పుగల్‌లో 27, జైనూర్‌లో 27, పోచారలో 26.8 మి.మి చొప్పున వర్షం కురిసింది. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు అత్యధికంగా జగిత్యాల జిల్లా జైనాలో 42.3డిగ్రీలు నమోదయ్యాయి.

## నేడు పరకాలలో 11 కెవి మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ నిలుపుదల

**పరకాల, మే 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల పట్టణంలో నేడు (గురువారం) 8 నుండి 10 గం.. వరకు వివిధ ప్రాంతాలలో 11కేవీ పరకాల టౌన్ వన్ ఫీడర్ కరెంటు లైను మరమ్మత్తుల దృష్ట్యా చెట్లు తొలగించే కార్యక్రమం ఉన్నందున వివిధ ప్రాంతాలలో విద్యుత్ నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ జి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.1 సాయిబాబా టెంపుల్, 2 హెచ్పి పెట్రోల్ పంప్, 3 వ్యవసాయ మార్కెట్, 4 అంబేద్కర్ సెంటర్, 5 భూపాలపల్లి రోడ్, 6 కూరగాయల మార్కెట్, 7బొడ్రాయి, 8 మేదరి వాడ ఈ ప్రాంతాలలో విద్యుత్ నిలిపివేయడం జరుగుతుందని, విద్యుత్ వినియోగదారులు, ప్రజలు అందరు సహకరించ గలరని ఏఈ జి సత్యనారాయణ పేర్కొన్నారు.

## సింగపూర్ కొత్త ప్రధానిగా లారెన్స్ వాంగ్

**సింగపూర్,మే 15(పిసిడబ్ల్యూ న్యూస్):** సింగపూర్ కొత్త ప్రధానిగా లారెన్స్ వాంగ్ (51) బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమాన్ని టెలివిజన్‌లో ప్రత్యక్ష ప్రసారం చేశారు. రెండు దశాబ్దాల పాటు ప్రధానిపదవి నిర్వహించి రాజీనామా చేసిన లీ సీన్ లూంగ్ స్థానంలో లారెన్స్ వాంగ్ బాధ్యతలు స్వీకరించారు. పూర్వపు ఉప ప్రధాని అయిన వాంగ్ బుధవారం (స్థానిక కాలమానం ప్రకారం) రాత్రి 8 గంటల తరువాత ఇస్తానా ప్రభుత్వ కార్యాలయంలో ప్రధానిగా ప్రమాణం చేశారు.సుసంపన్న దేశమైన సింగపూర్‌కు సారథ్యం వహిస్తున్న లీ కుటుంబేతర రెండవ నేత వాంగ్. 'చట్ట ప్రకారం, నా సామర్థం మేరకు ప్రధానిగా నా బాధ్యతలను సర్వకాల సర్వావస్థలందు నమ్మకంగా నిర్వహిస్తానని ప్రమాణం చేస్తున్నా' అని వాంగ్ తెలిపారు. వాంగ్ మంత్రివర్గ సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. సీనియర్ మంత్రి సహాయకునిగా నియుక్తుడైన మాజీ ప్రధాని లీ కూడా వారిలో ఉన్నారు. వాంగ్ యుఎస్‌లో చదువుకున్న ఆర్థికవేత్త.

## కడుపులో పిండానికీ జీవించే హక్కు : సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ,మే 15(పిసిడబ్ల్యూ న్యూస్):** 27 వారాల గర్భాన్ని తొలగించేందుకు అనుమతించాలని కోరుతూ ఢిల్లీకి చెందిన 20 ఏళ్ల అవివాహిత అక్కడి హైకోర్టును ఆశ్రయించగా, నిరాకరిస్తూ మే 3న తీర్పు వెలువడింది. దీనిపై బాధిత మహిళ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వం లోని జస్టిస్ ఎస్‌వీ ఎన్ భట్టీ, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం విచారించింది. తల్లి కడుపు లోని పిండానికీ జీవించే ప్రాథమిక హక్కు ఉందని స్పష్టం చేసింది. 27 వారాల గర్భాన్ని తొలగించాలంటూ 20 ఏళ్ల అవివాహిత చేసిన విజ్ఞప్తిని తోసిపుచ్చింది." గర్భం దాల్చి ఏడు నెలలు పూర్తి కావొస్తోంది. చిన్నారి మనుగడ మాటేమిటీ ? ఆ సమస్యను ఎలా పరిష్కరిస్తారు? తల్లి కడుపు లోని పిండానికీ, జీవించే ప్రాథమిక హక్కు ఉంది. దాని గురించి ఏం చెబుతారు ? మెడికల్ బోర్డు ఇచ్చిన నివేదిక ప్రకారం పిండంతోపాటు తల్లికూడా పూర్తి ఆరోగ్యంగా ఉన్నట్టు తెలుస్తోంది. ఈ నేపథ్య ంలో ఆ గర్భాన్ని కొనసాగించేందుకు మహిళకు ఎటువంటి ప్రమాదం లేదు. గర్భవిచ్ఛిత్తికి నైతికంగా చట్టపరంగా అనుమతి లేదు. చట్టానికి విరుద్ధంగా ఎటువంటి ఆదేశాలు జారీ చేయలేం " అని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది.

## వైసిపికి ఓటమి తప్పదు: పవన్ కళ్యాణ్



**ఏపి,మే 15(పిసిడబ్ల్యూ న్యూస్):** ఏపిలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసిపికి ఓటమి తప్పదని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అన్నారు. రాష్ట్రంలో ఓటర్లు విజ్ఞతతో ఓట్లు వేశారని , 81.86శాతం పోలింగ్ నమోదు కావటమే అందుకు నిదర్శనం అన్నారు. వైసిపి పోలింగ్ ప్రక్రియకు ఆటంకాలు కలిగించేందుకు, బెదిరింపులకు , దాడులకు పాల్పడ్డా ఓటర్లు వెనకంజ వేయకుండా తమ హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. పిఠాపురం నియోజకవర్గంలో తాను భారీ మెజారిటీతో విజయం సాధించనన్నట్టు వెల్లడించారు. పోలింగ్ కూడా వైసిపి నేతలు దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి అఖిలప్రియ గన్‌మెన్‌పై దాడికి దిగారని, తాడిపత్రిలో అశాంతి రేపారన్నారు. హింసకు పాల్పడే వారే ఎన్నికల సంఘాన్ని , పోలీసులను నిందించడం విడ్డూరంగా ఉందున్నారు. పోలింగ్ అనంతరం హింసపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలన్నారు. ఈవిఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్‌రూంల వద్ద భద్రతను మరింతగా పెంచాలని ఎన్నిలక సంఘానికి విజ్ఞప్తి చేశారు. జూన్ 4న వచ్చే ప్రజాతీర్పుతో వైసిపి మరో సారి హింసకు పాల్పడే అవకాశం ఉందన్నారు. పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించాలని పవన్ కళ్యాణ్ ఈ మేరకు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## ఎపిలో హింసాత్మక సంఘటనలపై ఈసీ ఆగ్రహం




**ఏపి,మే 15(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లోను, ఆ తరువాత జరిగిన హింసాత్మక సంఘటనలను నియంత్రించడంలో అధికార యంత్రాంగం వైఫల్యంపై ఎన్నికల కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ సంఘటనలపై వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి, డీజీపీ చీఫ్ హరీశ్ కుమార్ గుప్తాలకు ఈసీ సమన్లు జారీ చేసింది. గత మార్చిలో పోలింగ్ తేదీలు ప్రకటించినప్పుడు ఎన్నికల పోలింగ్ సంబంధిత ఘర్షణలపై ఎన్నికల కమిషన్ రాజకీయ పార్టీలకు ముందుగా హెచ్చరించింది. మోడల్ కోడ్ అమలులోఉన్నంతవరకు హింసాత్మక సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి, డిజిపి చీఫ్ హరీశ్ కుమార్ గుప్తాలకు కమిషన్ సూచించింది. కేంద్ర చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ స్వయంగా ఎన్నికల పరిస్థితిని బుధవారం సమీక్షించారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ , తెలుగుదేశం పార్టీ మద్దతుదార్ల మధ్య హింసాత్మక ఘర్షణలు జరిగాయి. పోలింగ్ కూడా హింసాత్మక సంఘటనలు జరిగాయి. పల్నాడు జిల్లా మాచెర్లలో ఈవిఎంలను ధ్వంసం చేశారు. స్థానిక అధికారుల వాహనాలపై పెట్రో బాంబుల దాడి జరిగినట్టు వార్తలు వచ్చాయి. బాపట్ల ఎంపీ వాహనాన్ని తగులబెట్టారు.

## న్యాయవాదులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించిన బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జల ప్రేమేందర్ రెడ్డి

**హనుమకొండ ప్రతినిధి, మే 15 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం వరంగల్, నల్లగొండ,ఖమ్మం గ్రాడ్యుయేట్ల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక బిజెపి అభ్యర్థి గుజ్జల ప్రేమేందర్ రెడ్డి బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి అధ్వర్యంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల కోర్టులో న్యాయవాదులను కలిసి ప్రచారం నిర్వహించి మొదటి ప్రాధాన్యత ఓటు బీజేపీకి వేసి ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మాతంగి రమేష్ బాబు, బిజెపి రాష్ట్ర నాయకులు రావు అమరేందర్ రెడ్డి, లీగల్ సెల్ న్యాయవాదులు సి.విద్యాసాగర్ రెడ్డి, సంసాని సునీల్, అల్లం నాగరాజు, జువ్వాడి నర్సింగా రావు, కొత్త రవి, సంజీవ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, జిల్లా బిజెపి నాయకులు పాల్గొన్నారు.





# మేం ప్రతి దాడులు చేయం.. అలాంటి సంస్కృతి మా పార్టీకి లేదు

**అచ్చంపేటటౌన్, మే 15(పిసిడబ్ల్యూ న్యూస్):** దాడులకు ప్రతి దాడులు చేసే సంస్కృతి తమది కాదని, దాడి జరుగుతున్నా పోలీసులు చోద్యం చూస్తూ అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్నారని బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో కలిసి బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో విలేకరులతో మాట్లాడారు.పోలింగ్ మరుసటి రోజు కాంగ్రెస్ నేతలు గూండాల్లా వ్యవహరించి బీఆర్ఎస్ కౌన్సిలర్ సుంకరి నిర్మలబాలరాజు ఇంటిపై దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ అక్రమ సంపాదనకు మరిగి దాడులకు ప్రేరేపిస్తున్నాడని ఆరోపించారు. పోలీసుల సమక్షంలోనే బీఆర్ఎస్ నేతలపై దాడులు జరిగితే.. ఇప్పటివరకు ఒక్కరిని కూడా అరెస్ట్ చేయకపోవడం బాధాకరమన్నారు. తమ హయాంలో



మైనింగ్ మాఫియాను అడ్డుకుంటే.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పెంచి పోషిస్తున్నదని మండిపడ్డారు.వ్యాపారులపై ఒత్తిడి పెంచి వసూళ్లకు పాల్పడుతున్న సంఘ విద్రోహ శక్తులను స్థానిక ఎమ్మెల్యే వెనకేసుకొస్తున్నారన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ దాడులను చూస్తుంటే చాలా సిగ్గుగా ఉందన్నారు. పోలీసు వ్యవస్థ ప్రేక్షక పాత్ర వహించడం హృదయాన్ని కలిచివేసిందన్నారు. దాడిచేసిన వారిని పట్టుకోకుండా పరారీలో ఉన్నారని చెప్పడం ఎన్నో అనుమానాలకు తావిస్తుందన్నారు.వంగూర్‌లో మైనర్లు ఓటేస్తున్నారని ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకుడు కోట్ల నరేందర్‌రావుపై రంగారావు, సీఎం రేవంత్‌రెడ్డి తమ్ముడు ఎనుమల చింతలరెడ్డి ఆదేశాల మేరకు దాడులకు పాల్పడడం అమాను షమన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్, కౌన్సిలర్లు సుంకరి నిర్మలబాలరాజు, శంకర్, నృపటేల్, రమేశ్‌రావు, కుతుబుద్దీన్, జెడ్పీటీసీ రాంబాబు పాల్గొన్నారు.

# యూకే పార్లమెంట్ బరిలో తెలంగాణ బిడ్డ.. లేబర్ పార్టీ అభ్యర్థిగా పోటీ

**హైదరాబాద్, మే 15(పిసిడబ్ల్యూ న్యూస్):**బ్రిటన్ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీకి తెలంగాణ బిడ్డ ఎంపిక య్యాడు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోహెడ మండలం శనిగరం గ్రామానికి చెందిన ఉదయ్ నాగరాజు లేబర్ పార్టీ నుంచి ఎన్నికల బరిలో నిలుస్తున్నాడు. లేబర్ పార్టీ 'నార్త్ బెడ్ ఫోర్డ్ షైర్' పార్లమెంటరీ కాండిడేట్‌గా ఆ పార్టీ ప్రకటించింది. నార్త్ బెడ్ ఫోర్డ్ షైర్ నియోజకవర్గం కొత్తగా ఏర్పడింది. ప్రస్తుతం బ్రిటన్‌లో ఎన్నికల హడావిడి మొదలయింది.రష్యా -ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయిల్ - పాలస్తీనా సంఘర్షణ, ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక మాంద్యం ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలోఈ ఎన్నికల మీద ప్రపంచ దేశాల దృష్టి కేంద్రీకృతమైంది. కాగా, శనిగరం గ్రామానికి చెందిన నాగరాజు హనుమంత రావు, నిర్మలాదేవి దంపతుల కుమారుడు ఉదయ్. చిన్నప్పటి నుంచే కష్టపడే తత్వం కలిగి ఉండే ఉదయ్ అంచెలంచెలుగా ఎదిగారు. బ్రిటన్‌లోని ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీ కాలేజీ అఫ్ లండన్‌లో పాలనా శాస్త్రంలో పీజీ చేసారు. భావితరాలపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావాన్ని ముందుగానే పసిగట్టి ఏఐ పాలసీ లాబ్స్ అనేథింక్-ట్యాంక్‌ను నెలకొల్పారు.అంతర్జాతీయ వక్తగా, రచయితగా మంచి పేరు సంపాదించారు. క్షేత్రస్థాయి సమస్యలపైన ఉదయ్‌కు మంచి పట్టు ఉంది. స్కూల్ గవర్నర్‌గా, వాలంటీర్‌గా, రాజకీయ ప్రచారకుడిగా దశాబ్దకాలంగా ఇంటింటికీ ప్రచారంలో పాల్గొంటూ సామాన్యుల కష్టాలపై మంచి అవగాహన సాధించారు. వచ్చే ఎన్నికల్లో లేబర్ పార్టీ అధికారంలోకి వస్తుందని పలు సర్వేలు తేల్చి చెబుతున్నాయి. దీంతో తెలుగు ముద్దు బిడ్డ ఉదయ్ కూడా బ్రిటన్ పార్లమెంట్ ఎన్నికల్లోఎంపీగా ఘన విజయం సాధించడం ఖాయంగా కనిపిస్తున్నది.



# ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారి దిగ్బంధం

**హైదరాబాద్,మే 15(పిసిడబ్ల్యూ న్యూస్):** ధాన్యం కొనుగోళ్ల జాప్యంపై అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టపడి, అప్పులు చేసి పంటలు పండిస్తే ప్రభుత్వం కోనుగోలు చేయక పోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై మండిపడుతున్నారు. కండ్ల ముందే పంటలు పాడవుతున్నా పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన రైతులు ఆందోళన బాటపడుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాలను దిగ్బంధిస్తూ, రోడ్లపై బైఠాయిస్తూ తమ నిరసనను తెలుపుతున్నారు. తాజాగా యాదాద్రి భువనగిరి జిల్లాలో అన్నదాతలు ఆందోళనబాటపట్టారు.నెల గడుస్తున్నా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో తమ ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడంతో ఆగ్రహించిన రైతులు, బుధవారం బీబీనగర్ మండలం గూడూరు



గ్రామంలో హైదరాబాద్ - వరంగల్ జాతీయ రహదారిని దిగ్బంధం చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. గంట పాటు రాస్తారోకో నిర్వహించారు. దీంతో జాతీయ రహదారిపై ఎక్కడికక్కడ వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి.స్థానిక తహసీల్దార్ శ్రీధర్ ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. కాగా, అంతకుముందు భువనగిరి మండలం పచ్చళ్లపాడు తండా గ్రామానికి చెందిన గిరిజన రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట ధర్నాకు దిగారు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి వడ్లు కొనకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.


## విస్తరిస్తున్న రెనోవా హాస్పిటల్స్.. మలక్‌పేటలో క్యాన్సర్ సేవలు

**హైదరాబాద్, మే 15(పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్‌లో విస్తృతంగా సేవలు అందిస్తున్న రెనోవా హాస్పిటల్స్ కొత్తగా మరో కేన్సర్ ఆస్పత్రిని అందుబాటులోకి తీసుకొచ్చింది. మలక్‌పేటలోని బీబీ హాస్పిటల్స్‌తో ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం మేరకు బీబీ క్యాన్సర్ హాస్పిటల్‌ను అత్యాధునిక క్యాన్సర్ సంరక్షణ సౌకర్యాలతో అభివృద్ధి చేసి.. రెనోవా బీబీ క్యాన్సర్ హాస్పిటల్‌గా ప్రారంభించినట్లుగా రెనోవా యాజమాన్యం ప్రకటించింది.ఈ సందర్భంగా రెనోవా గ్రూప్ హాస్పిటల్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి.శ్రీధర్ మాట్లాడుతూ.. ఈ హాస్పిటల్ రెనోవా గ్రూప్‌లో 9వ కేంద్రంగానూ.. ఆంకాలజీలో ఐదో కేంద్రంగా ఉండనుందని తెలిపారు. ప్రజలకు ఆదర్శప్రాయమైన ఆరోగ్య సంరక్షణ సేవలు అందించడం వైపుగా తమ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయి అవుతుందని పేర్కొన్నారు.విద్యానగర్‌లో కూడా దుర్గాబాయి దేశ్‌ముఖ్ హాస్పిటల్ నుంచి కూడా రెనోవా గ్రూప్ సేవలు అందుబాటులోకి తీసుకొస్తామని వెల్లడించారు.




## సాయం చేయాలంటూ పిలిచి.. మొబైల్ ఫోన్ చోరీ!

బంజారాహిల్స్, **మే 15(పిసిడబ్ల్యూ న్యూస్):** సాయం చేయాలంటూ పిలిచి మొబైల్ ఫోన్‌నుతస్కరించిన వ్యక్తులపై ఫిలింనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. లంగర్‌హౌజ్ సమీపంలోని ప్రశాంత్‌నగర్‌కు చెందిన ఎం.విజయ్‌కుమార్ ఈ నెల 11న పనిమీద ఓయూ కాలనీలోని బంధువుల ఇంటికి వెళ్లాడు. అక్కడ పని ముగిసిన తర్వాత టిఫిన్ చేసేందుకు భీమాస్ హొటల్‌కు వెళ్లాడు. టిఫిన్ చేసిన తర్వాత కారు తీసుకునేందుకు వెళ్తుండగా ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వచ్చి అతడి సమీపంలో కిందపడిపోయినట్లు నటించారు.వారిలో ఓ వ్యక్తి రోడ్డుమీద పడి ఉండగా రెండో వ్యక్తి బైక్ లేపడానికి ప్రయత్నిస్తూ సాయం చేయాలంటూ విజయ్‌కుమార్‌ను కోరాడు. దీంతో బైక్‌ను లేపగానే వేగంగా ఇద్దరూ కలిసి ముందుకు దూసుకువెళ్లారు. వారు వెళ్లిన తర్వాత తన జేబులో చూసుకోగా విజయ్‌కుమార్‌కు చెందిన మొబైల్ కనిపించలేదు. అన్ని ప్రాంతాల్లో గాలించినా లాభం లేకపోవడంతో తనను సాయం కోరినట్లు నటించిన వారే మొబైల్ ఫోన్ తస్కరించి ఉంటారని బాధితుడు బుధవారం ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.ఐపీసీ 420,379 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# క్రేజీ టాక్..

## విజయ్ దేవరకొండతో సాయిపల్లవి రొమాన్స్..!



టాలీవుడ్ స్టార్ యాక్టర్ విజయ్ దేవరకొండ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. వీటిలో ఒకటి. రాజావారు రాణిగారు ఫేం రవికిరణ్ కోలా డైరెక్ట్ చేస్తున్నాడు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో రూరల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కనున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే లాంఛ్ చేసిన మోషన్ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. కాగా ఈ చిత్రానికి సంబంధించి ఆసక్తికర వార్త ఒకటి నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఈ చిత్రంలో కోలీవుడ్ భామ సాయిపల్లవిని ఫీ మేల్ లీడ్ రోల్ కోసం తీసుకోవాలని దిల్ రాజు టీం భావిస్తుందన్న అప్‌డేట్ ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. దీనిపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఏం లేకున్నా.. ఒకవేళ ఇదే నిజమైతే సిల్వర్ స్క్రీన్‌పై విజయ్‌దేవరకొండ, సాయిపల్లవి క్రేజీ కాంబో చాలాఎక్జయిటింగ్‌గా ఉండబోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. మరి దీనిపై రాబోయే రోజుల్లో ఏదైనా అధికారిక ప్రకటన వస్తుందేమో చూడాలంటున్నారు సినీ జనాలు.'నా చేతుల మీద ఉన్న రక్తం వాళ్ల చావుకు చిహ్నం కాదు..వ్యక్తిగా నా పునర్జన్మకు సంకేతం' అని మోషన్ పోస్టర్‌కు క్యాప్షన్ ఇవ్వగా.. పోస్టర్‌లో నెత్తురుతో నిండిన కత్తి, ఆ కత్తి పట్టిన చెయ్యి కనిపిస్తుండగా.. 'కత్తి నాదే.. నెత్తురు నాదే.. యుద్ధం నాతోనే' అని రాసి ఉంది. మోషన్ పోస్టర్‌తోనే ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచేస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్నాడు విజయ్ దేవరకొండ. సాయిపల్లవి ప్రస్తుతం నాగ చైతన్య హీరోగానటిస్తోన్న తండేల్‌లో ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. మరి విజయ్ సినిమా ఆఫర్‌పై ఏదైనా హింట్ ఇస్తుందేమో చూడాలి.

# యశ్ 'టాక్సిక్'లో మరో బాలీవుడ్ నటి.?



'కేజీఎఫ్' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత కన్నడ స్టార్ హీరో యష్ చేస్తున్న చిత్రం 'టాక్సిక్?'. యాశ్ 19గా తెరకెక్కనున్న ఈ సినిమాకు జాతీయ అవార్డు గ్రహీత గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తుండగా.. కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తుంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రంలో మొదట యశ్?కు జోడీగా సాయిపల్లవి నటించనున్నట్లు టాక్ నడిచింది. ఆ తర్వాత ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ నటి కరీనాకపూర్ ఎంపికైనట్లు తెలుస్తుంది. అయితే దీనిపై మేకర్స్ ఎటువంటి క్లారిటీ ఇవ్వలేదు. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీకి సంబంధించి మరో వార్త వైరల్ అవుతుంది. ఈ చిత్రంలో బాలీవుడ్ నటి హ్యూమా ఖురేషీ కూడా ఎంపిక అయినట్లు తెలుస్తుంది. ఇప్పటికే ఈ విషయంపై హ్యూమా ఖురేషీని సంప్రదించగా.. ఖురేషీ ఒకే చెప్పినట్లు టాక్. గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కనున్న ఈ సినిమాను వచ్చే ఏడాది ఏప్రిల్ 10న వరల్డ్ వైడ్‌గా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది.

# కేన్స్‌లో సందడి చేయనున్న కియారా



ఫ్రాన్స్‌లో జరిగే కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ 2024 వేడుకలో వివిధ దేశాలకు చెందిన పలువురు సినీ ప్రముఖులు పాల్గొనబోతున్నారు. పలువురు భారతీయ నటీనటులు ఈ అంతర్జాతీయ వేదికపై తమదైన ముద్ర వేయడానికి సిద్ధంగా ఉన్నారు. గేమ్ ఛేంజర్ సినిమా హీరోయిన్ కియారా అద్వానీ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ 2024లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించడానికి ఎంపికైనట్లు తెలిసింది. ఆమె కేన్స్‌లో వానిటీ ఫెయిర్ హోస్ట్ చేస్తున్న రెడ్ సీ ఫిల్మ్ ఫౌండేషన్ యొ క్క ఉమెన్ ఇన్ సినిమా గాలా డిన్నర్‌కు హాజరు కానుంది. రెడ్ సీ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ప్యానెల్‌లో కియారా అద్వానీ, సల్మా అబు దీఫ్, సరోచా చంకిమ్హా, అధ్వా ఫహద్, అసీల్ ఒమ్రాన్, రమతా టౌలే సైతో సహా ప్రపం చవ్యా ప్తంగా ఉన్న ఆరుగురు ప్రతిభా వంతు లైన మహిళలు ఈ ఈ వెంట్‌లో పాల్గొంటారు. ఇక అం దాల తారలు కియారా అద్వానీ, ఐశ్వర్య రాయ్ బచ్చన్, శోభితా ధూళిపాళ, అదితి రావ్ హైదరీ రెడ్ కార్పెట్‌పై సందడి చేయనున్నారు.

# కాజల్ అగర్వాల్ సత్యభామ మ్యూజికల్ ఈవెనింగ్ నేడే



టాలీవుడ్ బ్యూటీ కాజల్ అగర్వాల్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం సత్యభామ. సుమన్ చిక్కాలా డైరెక్షన్‌లో 60గా తెరకెక్కుతున్న సత్యభామ నుంచి ఇప్పటికే లాంఛ్ చేసిన టైటిల్ గ్లింప్స్.. నెట్టింట చక్కర్లు కొడుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి. ఇప్పటికే మేకర్స్ రిలీజ్ చేసిన నవీన్‌చంద్ర, కాజల్ జర్నీతో శ్రేయాఘోషల్ మృదువైన వాయిస్‌తో సాగే కల్లారా సాంగ్ నెట్టింట సందడి చేస్తోంది. కాగా ఇవాళ సాయంత్రం హైదరాబాద్‌లో సత్యభామ మ్యూజికల్ ఈవెనింగ్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. వెతుకు వెతుకు సాంగ్‌ను లాంఛ్ చేయనున్నారు. ఈవెంట్ లో నేడే సాయంత్రం 6 గంటల నుంచి షురూ కానుంది. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి కంపోజిషన్‌లో ఈ పాట పాడారని కాజల్ అప్‌డేట్ ఇస్తూ వీడియో ే ష ం ్ చే సి ం ది. క్రైం థ్రిల్లర్ జోనర్‌లో వస్తోన్న ఈ మూవీని శశి కిరణ్ టిక్కా ని ర్మి స్తు న్నా ర ు. మేకర్స్ రీసెంట్‌గా కాజల్ స్టైలిష్ గన్ లోడ్ చేసి పేలుస్తున్న విజువల్స్‌తో డిజైన్ చేసిన వీడియోను షేర్ చేస్తూ.. సినిమాను మే 17న విడుదల చేస్తున్నట్టు ప్రకటించారని తెలిసిందే. ఈ చిత్రంలో కాజల్ భయంతో పరిచయం లేని సత్యభామ అనే పోలీ సాఫీసర్‌గా కనిపించ బోతున్నట్టు గ్లింప్స్, టీజర్‌తో క్లారిటీ ఇచ్చేశాడు డైరెక్టర్.